జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 13 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 248 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:16 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఎగ్జిట్ పోల్స్‌పై విశ్వాసం లేదు

**మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్**

**పాట్నా,నవంబర్12(ప్రజాజ్యోతి):** బీహార్‌లో తమ కూటమిదే అధికారమని, ఎగ్జిట్ పోల్స్‌ను తాము

మిగతా1 2లో..

## సీఐడీ విచారణకు హాజరైన ప్రకాశ్‌రాజ్

- బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని పిలుపు
- బెట్టింగ్ యాప్‌ల కేసులో సీఐడీ దూకుడు

**హైదరాబాద్,నవంబర్12(ప్రజాజ్యోతి):** బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కేసులో సీఐడీ


మిగతా 2లో..

# ఐఎస్ఐ హస్తం!

- ఢిల్లీ పేలుళ్ల వెనుక జైషే మహ్మద్ ప్రమేయం!
- ఢిల్లీ బ్లాస్ట్‌పై దర్యాప్తు సంస్థల అనుమానం!!
- 26/11 ముంబయి దాడుల తరహా పేలుళ్లకు కుట్ర
- భారీగా పేలుడు పదార్థాలు సిద్ధం చేస్తున్న ఉగ్రవాదులు
- ఎర్రకోట పేలుడుతో బయటపడుతున్న పలు విషయాలు
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు ప్రధాని మోడీ పరామర్శ

**న్యూఢిల్లీ,నవంబర్12(ప్రజాజ్యోతి):** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద సోమవారం రాత్రి జరిగిన బాంబు పేలుడు ఘటనతో యావద్దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దాడి వెనుక పాక్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు వెల్లడవుతుండటంతో మరోసారి జైషే ఉగ్రవాది మసూద్ అజార్ పేరు తెరపైకి వచ్చింది. ఐఎస్ఐ నిధులతో ఉగ్రవాదాన్ని నడిపిస్తున్న అజార్‌కు 26/11 ముంబై దాడుల నుంచి తాజాగా ఢిల్లీ బ్లాస్ట్ వరకూ ప్రమేయం ఉందని నిఘా సంస్థలు బలంగా నమ్ముతున్నాయి. పాక్ గడ్డపై అజార్ లేడని ఆ దేశం బుకాయిస్తున్నప్పటికీ ఇస్లామాబాద్ అండదండలతో అతను స్వేచ్ఛగా పాక్ గడ్డపై ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఇప్పుడు ఎర్రకోట వద్ద జరిగిన 10/11 బ్లాస్ట్‌లో ఆయన

మిగతా 2లో..



## ఢిల్లీ పేలుడు ఘటన కిరాతక చర్య

- ఉగ్రవాదంపై పోరు కొనసాగుతుంది
- తీవ్రంగా ఖండించిన కేంద్రకేబినేట్
- మృతులకు మంత్రివర్గం సంతాపం
- పార్లమెంటరీ స్థాయి కమిటీ సమావేశం
- ఎర్రకోట పేలుళ్లపై చర్చకు తిరస్కరణ

**న్యూఢిల్లీ,నవంబర్12(ప్రజాజ్యోతి):** దిల్లీ పేలుడు ఘటనను ఖండించిన కేంద్ర కేబినెట్.. ఇది కిరాతక ఉగ్ర ఘాతుకంగా పేర్కొంది. ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ ఘటనకు కారకులైన వారిని చట్టం ముందు నిలబెడతామని ఉద్ఘాటించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దిల్లీ

మిగతా 2లో..



## కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

- ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చలు
- అధికారులతో సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్ష



**కాళేశ్వరం పునరుద్ధరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసరత్తు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు.**

**హైదరాబాద్,నవంబర్12(ప్రజాజ్యోతి):** ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గత బిఆర్ఎస్ హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు – నిర్మాణం – నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్

మిగతా 2లో..



## మేడారంలో మంత్రుల పర్యటన

- పనులను పర్యవేక్షించిన మంత్రులు
- భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు

**ములుగు,నవంబర్12(ప్రజాజ్యోతి):** మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు.

మిగతా 12లో..

## మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది

- మంత్రి పదవికోసం నేనెప్పుడూ అడగలేదు
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టీకరణ



**హైదరాబాద్,నవంబర్12(ప్రజాజ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టతనిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాను చాలా సంతోషంగా ఉన్నానని, మంత్రి పదవి కావాలని తాను ఎక్కడ అడగడం లేదని కూడా ఆయన వివరణ ఇచ్చారు. ' పార్టీ లో నేను ఆర్గనైజషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటపడటం లేదు. నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తిగా సహకారం అందిస్తున్నారు. నాకు, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'. అని మహేష్ గౌడ్ చెప్పారు. తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగిందన్న మహేష్ గౌడ్.. పార్లమెంట్

మిగతా 12లో..

# నివారిద్దాం

**వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం**

- రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్
- రాష్ట్ర స్థాయిలో 3 ప్లైయింగ్ స్క్వాడ్ బృందాలు
- రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష

**హైదరాబాద్, నవంబర్12(ప్రజాజ్యోతి):** వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, రాష్ట్ర స్థాయిలో 3 ప్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాధికారుల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా నిరంతరం ఉండేలా ఎ÷–లాన్ ఆఫ్ యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు. అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ లోడింగ్

మిగతా 12లో..



## డిజిపిపై అభ్యంతరకర వ్యాఖ్యలు

- కేటీఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- ఐపిఎస్ అధికారుల సంఘం ప్రకటన

**హైదరాబాద్, నవంబర్12(ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు

మిగతా 12లో..

## మళ్లీ వాయిదా ..

**కేబినెట్ సమావేశంల 15కు వాయిదా**

**హైదరాబాద్, నవంబర్12(ప్రజాజ్యోతి):** బుధవారంజరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం మళ్లీ వాయిదా పడింది. ఈ నెల 15వ తేదీకి వాయిదా పడింది. శనివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం

మిగతా 12లో..

## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

- యువత కొత్త ఆలోచనలతో రావాలి
- మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు



**హైదరాబాద్,నవంబర్12(ప్రజాజ్యోతి):** యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు. వీటి ద్వారా స్వం శక్తులుగా ఎదగాలన్నారు. అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితిక మనం ఎదగాలని శ్రీధర్‌బాబు అన్నారు.

# సంపాదకీయం

## ఉగ్రమూకల ఏరివేత తక్షణ కర్తవ్యం !

ఉగ్రవాదులను అణచివేయడంలో కఠినంగా వ్యవహరించాల్సిందే. అలాంటి వారిని ఏరిపారేయాల్సిందే. ఇంతకాలం పాక్ నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేస్తూ ఉండేవారు. సరిహద్దుగుండా వచ్చి దాడులకు తెగించేవారు. తాజాగా ఢిల్లీ ఎర్రకోట ఘటనతో ఇక్కడి వారినే ఎంపిక చేసుకుని శిక్షణ ఇస్తున్నట్లుగా తేలిపోయింది. ఇలాంటి ఉగ్రవాద సంస్థలను గుర్తించి వాటిని లేపేయాలి. అలాగే ఇక్కడ ఉగ్రవాదులుగా తయారవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఖండఖండాలుగా నరికి కాకులకు గద్దలకు వేయాలి. అమయాకుల ప్రాణాలు తీస్తున్న వారు ఎవరైనా నడిరోడ్డుపై ఉరితీయాల్సిందే. ఎందుకంటే ఎర్రకోట పేలుడు ఘటనతో పాటు, ఫరీదాబాద్ వ్యవహారంలో మనదేశానికి చెందిన వారే ఉండడం, అందులో ఓ లేడీ డాక్టర్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పాక్‌లోని ఉగ్రమూకలకు నాయకత్వం వహిస్తున్న వారు ఇక్కడి వారిని ఇస్లామిక్ టెర్రరిజంలోకి లాగి విధ్వంస రచన చేస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి అంతమొందించాల్సిందే. ఇక్కడ చట్టం ముందు నిలబెడతామంటే కదురదు. ఇలాంటి వారికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వెనువెంటనే ఉరితీతలు అమలు చేయాలి. అప్పుడే ఉగ్రమూకల్లో చేరాలనుకునే వారికి భయం కలుగుతుంది. పహల్గామ్ హత్యాకాండ తరవాత పాక్‌పై దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసినా వారిలో మార్పు కానరావడం లేదు. సరికదా మరింతగా రెచ్చి పోతున్నారనడానికి తాజా ఎర్రకోట పేలుడు ఘటనను చూడాలి. ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ దురాగతం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద సంఘటన సాయంత్రం జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ సరిహద్దుల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళ్లు, పిస్టళ్లు స్వాధీనం చేసుకు న్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని తేలింది. అయితే ఇందులో కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ లాంటిదే కశ్మీర్‌లో చేపట్టాలి. నిరంతరం అక్కడ ఇల్లిల్లూ గాలించాలి. నిఘా పెంచాలి. 1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద చర్యల పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ మనవద్ద ఓ మహిళా డాక్టర్ పట్టుబడడమే. అంతేగాకుండా ఉగ్రవా చర్యలకు ఆమె విరాళాలు సేకరించడం కూడా ఆందోళన కలిగిస్తోంది. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయనడానికి తాజా ఘటనే నిదర్శనం. కాశ్మీర్ నుంచి ఉగ్రవాదులు పేలుడు సామగ్రిని భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభ మయ్యాయి. మన భద్రతా దళాలు గతంలో కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి.అయినా ఉగ్రమూకులు చెలరేగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటన తరవాత ఎవర్నీ వదిలి పెట్టబోమని భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అత్యసవర సమీక్షలు చేసి గట్టిగానే హెచ్చరికలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమిత్ షా, ఎన్ఐఏ అధికారులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమావేశాలు నిర్వహించారు. ఉగ్రవాద దాడుల్లో సైనికులు, ప్రజలు మరణించినప్పుడల్లా ఇలాంటి భద్రతా సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఉగ్రవాదుల్ని వదిలిపెట్టబోమని మన నేతలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. అయితే భారత్‌లో పాక్ ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడంలో ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదని ప్రజలు కోరుకుంటున్నారు. పాక్‌పై గతంలో ఆపరేషన్ సిందూర్ అర్థంతరంగా నిలిపి వేయడంపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. పహల్గామ్ సంఘటన తర్వాత భారత పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు యుద్దం లాంటి దాడి జరిగింది. యుద్ధం తీవ్రమవుతున్న దశలో అనూహ్యం గా కాల్పుల విరమణ జరిగింది. కాల్పుల విరమణ తర్వాత ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి అత్యంత కీలకమైన ప్రకటన ఒకటి చేశారు. 'భారతదేశం తన సైనిక చర్యను కేవలం తాత్కాలికంగా నిలిపివేసింది. భవిష్యత్‌లో పాకిస్తాన్ ఎటువంటి దాడి చేసినా భారత్ తిరిగి తీవ్రమైన ప్రతీకారం తీర్చుకుంటుంది. ఎవరి ప్రమేయం లేకుండా భారత్ స్వంత నిర్ణయం తీసుకుని పాక్‌కు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అణు హెచ్చరికలతో బెదరించలేరని కూడా అన్నారు. తాజాగా రాజధాని ఢిల్లీలోనే పాక్ ప్రేరిత ఉగ్రవాదులు దాడులు చేశారు. కాబట్టి ఎలాంటి చర్యలు ఉంటాయన్న విషయంలో ప్రజల్లో చర్చ సాగుతోంది. అందువల్ల ఉగ్రవాదులకు బుద్ధి చెప్పే విషయంలో కఠిన వైఖరితోనే ఉండాలి. భారత్ గడ్డపై ఉగ్రవాద చర్యలకు పాల్పడితే అంతే సంగతులు అన్న హెచ్చరిక ఉండాలి. భారత్‌తో పెట్టుకోలేమని గట్టిగా బుద్ధి చెబితే తప్ప ఈ రాక్షసకాండ ఆగదు. పాక్ విసయంలో మనం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ తీవ్రవాదంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందే.

## కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్సల్టెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్సల్టెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

## ఢిల్లీ పేలుడు ఘటన కిరాతక చర్య

మొదటిపేజీ తరువాయి..

కారు పేలుడు ఘటన నేప థ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర కేబి నెట్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. దర్యాప్తు కొనసాగుతున్న తీరు, భద్రతా చర్యలు, ఆయా సంస్థల మధ్య సమన్వయంపై దృష్టి సారించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రెండు నిమిషాల పాటు కేంద్ర కేబినెట్ మౌనం పాటించింది. ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, తదితరులు పాల్గొన్నారు. ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో దీనికి ఆమోద ముద్ర వేసింది. దీని ద్వారా ఆరేళ్లపాటు రూ.25,060 కోట్లు కేటాయించనున్నారు. ఎగుమతుల ఎకో సిస్టమ్ బలోపేతానికే ఈ మిషన్‌ను తీసుకొచ్చారు. ఎగుమతిదారుల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకం విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎర్రకోట సమీపంలో పేలుడు అంశం బుధవారంనాడిక్కడ జరిగిన హోం వ్యవహారాలపై పార్లమెంటరీ స్థాయీ కమిటీ సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. అయితే దీనిపై చర్చించేందుకు ఛైర్‌పర్సన్ నిరాకరించారు. విశ్వసనీయ వర్గాల కథనం ఛైర్‌పర్సన్ రాధా మోహన్ దాస్ నిరాకరించారు. దీనిపై సుమోటో ప్రకటన చేసేందుకు కూడా నిరాకరించారు. విపత్తు నిర్వహణ ఎజెండాపై పార్లమెంటరీ కమిటీ బుధవారంనాడు సమావేశమైంది. దీనిపై తమ అభిప్రాయాలు చెప్పేందుకు హోం



ప్రకారం, ఢిల్లీ పేలుడు ఘటనలో 12 మంది మృతి చెందిన అంశాన్ని లేవనెత్తేందుకు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ ఒకరు ప్రయత్నించారు. ఇంటెలిజెన్స్ వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేసారు. అయితే అంశంపై చర్చ చేపట్టేందుకు కమిటీ మంత్రిత్వ శాఖ, నేషనల్ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజిమెంట్ , నేషనల్ డిజాస్టర్ రెస్పాన్ ఫోర్స్ ÷ర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ క్యాంప్, హోం గార్డ్స్ డీజీలు హాజరయ్యారు.

# ఐఎస్ఐ హస్తం!



మొదటిపేజీ తరువాయి..

ప్రమేయంపై మరోసారి అనుమానాలు బలపడుతున్నాయి. హుండాయ్ ఐ20 కారులో నవంబర్ 10న జరిగిన పేలుడులో మృతుల సంఖ్య 12కు చేరింది. ఈ దారుణ ఘటన వెనుక జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు ఆధారాలు వెలుగుచూస్తున్నాయి. మసూద్ అజార్ (56) పాక్ జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ వ్యవస్థాపకుడు. ఇండియాలో అనేక ఉగ్రదాడులకు జైషే పాల్పడింది. అజార్‌ను భారత ఏజెన్సీలు గతంలో పట్టుకున్నప్పటికీ ఎయిర్ ఇండియా ఐసీ814 హైజాకింగ్ తరువాత అతన్ని విడిచిపెట్టారు. 1999 డిసెంబర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు ఢిల్లీ నుంచి ఖాట్మండు వెళ్తున్న ఐసీ814 విమానాన్ని హైజాక్ చేసి అమృత్‌సర్, లాహోర్, దుబాయ్ మీదుగా అఫ్గానిస్థాన్‌లోని కాందహార్‌కు మళ్లించారు. బందీల విడుదలకు ప్రతిగా అజార్, మరో ఇద్దరు ఉగ్రవాదులను ఇండియా విడిచిపెట్టింది. ఆ తర్వాతే 1999-2000లో జైషే మహ్మద్ సంస్థను అజార్ స్థాపించాడు. పాకిస్థాన్ నుంచి ఈ ఉగ్రసంస్థ కార్యకలాపాలు సాగిస్తోంది. 2001లో పార్లమెంటుపై దాడి, 2008 ముంబై దాడులు, 2016లో పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడి, 2019 పుల్వామా దాడిలో మసూద్ ఆజార్ ప్రమేయం ఉంది. తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనలో పలువురిని అరెస్టు చేయడంతో జైషే ప్రమేయం మరోసారి బయటకు వచ్చింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. ఈ దాడుల్లో 9 ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం కాగా, 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబ సభ్యులు కూడా చనిపోయారు. ఆయన పెద్ద సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, ఆతని భార్య, మేనకోడలు, ఐదుగురు పిల్లలు ఇందులో ఉన్నారు. అజార్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. తన కుటుంబసభ్యులు చనిపిపోయినందుకు తాను బాధపడటం లేదని, తాను కూడా వారితో చనిపోయి ఉంటే బాగుండేదని అజార్ అప్పట్లో వ్యాఖ్యానించాడు. ఆ తర్వాత పంజాబ్ ప్రావిన్స్‌లో జరిగిన ఒక ఇస్లామిక్ సెమినరీలో భారత్‌పై దాడులు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశాడు. కాగా, జైషే ఉగ్రవాద సంస్థ కొత్తగా జమాత్ ఉల్-మోయినాత్ అనే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటు చేసింది. మహిళలను ఇందులో రిక్రూట్ చేసుకుని ఉగ్రవాదంపై శిక్షణ ఇస్తోంది. గత నెలలో పుల్వామా దాడి మాస్టర్‌మైండ్ ఉమర్ ఫరూఖ్ భార్య అఫిరా బీబీ ఈ సంస్థ అడ్వయిజరీ కౌన్సిల్‌లో చేరింది. జైషే లింక్స్‌పై ఇటీవల ఫరీదాబాద్‌లో అరెస్టయిన మెడికల్ కాలేజీ డాక్టర్ షహీన్ సయూద్ ఇండియాలో జమాత్ ఉల్-మోయినాత్ యూనిట్ చీఫ్‌గా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఢిల్లీలో వరుస పేలుళ్ల కోసం ఉగ్రవాదులు జనవరి నుంచి పథక రచన చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం.

26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

వీరి టార్గెట్ లిస్ట్‌లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్ వంటి ఇతర ప్రముఖ కట్టడాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకోసం భారీగా బాంబులను కూడా తయారుచేస్తున్నట్లు పేర్కొన్నాయి. ఢిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది. జమ్మూకశ్మీర్, ఢిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది. ఇందులోభాగంగానే పలు అనుమానితులు, నిందితులను విచారించి వారి నుంచి కూపీ లాగుతున్నారు. ఈ టెర్రర్ మాడ్యూల్ అత్యంత శక్తిమంతమైన 200 ఐఈడీలను సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీలోని ఎర్రకోట, ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం సహా దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద పేలుళ్లకు పాల్పడాలని వీరు కుట్ర పన్నుతున్నట్లు తెలిపాయి. ఈ టెర్రర్ మాడ్యూల్‌పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక, ఢిల్లీలో పేలుడు జరిగిన ప్రాంతం నుంచి 40 నమూనాలను ఫోరెన్సిక్ అధికారులు సేకరించారు. ఇందులో కూడా అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లతో పాటు అత్యంత శక్తిమంతమైన మరో పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.



## ఎగ్జిట్ పోల్స్‌పై విశ్వాసం లేదు

మొదటిపేజీ తరువాయి..

నమ్మడం లేదని మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్ స్పష్టం చేశారు. మంగళవారంతో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. మంగళవారం సాయంత్రానికే ఎన్‌డిఏ కూటమి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తేజస్వియాదవ్ తోసిపుచ్చారు. తాను భ్రమల్లోనూ, అపార్థంలోనూ జీవించడం లేదని అన్నారు. ఎగ్జిట్ ఫలితాలపై బుధవారం పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నిన్న సాయంత్రం 6-7 అయినా ఓటు వేసేందుకు ప్రజలు క్యూల్లో నిలబడ్డారు. ఓటింగ్ ఇంకా జరుగుతుండగానే.. ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. మేము తప్పుడు ఆశావాదంలోనూ, అపార్థంలోనూ జీవించడం లేదు అని అన్నారు. ఈ సర్వేలు కేవలం మానసికంగా దెబ్బతీయడానికి, ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి బయటకొచ్చాయి. ఈ సర్వేలను చూపిస్తున్న వారిలో ఎవరినైనా ఈ సర్వేలను ఏ నమూనా ప్రకారం చేశారని అడిగితే వారు చెప్పలేరు. ఎందుకంటే ఇలాంటి సర్వేలు చేసినా అవి ఇంకా బయటకు వెల్లడవ్వలేదు అని తేజస్వియాదవ్ విలేకరులతో అన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే మహాగట్బంధన్ ప్రజాభిప్రాయం సేకరించింది. మాకు సానుకూలంగా ఉంది. ఈ ఎన్నికల్లో 1995 ఫలితాల కంటే మెరుగ్గానే ఉండొచ్చు. బీహార్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. ఎన్‌డిఏకి వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేశారు. మహాగట్బంధన్‌నే గెలుస్తుంది. నవంబర్ 14న ఫలితాలు వస్తాయి. నవంబర్ 18న సిఎం ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని నేను గతంలోనే చెప్పాను అని తేజస్వి పునరుద్ఘాటించారు.

## సీఐడీ విచారణకు హాజరైన ప్రకాశ్‌రాజ్

మొదటిపేజీ తరువాయి..

దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే హీరో విజయ్ దేవర కొండను విచారించిన సీఐడీ.. బుధవారం మరో నటుడు ప్రకాశ్ రాజ్ ను ప్రశ్నించింది. ప్రకాశ్ రాజ్ రెండోసారి బెట్టింగ్ యాప్స్ కేసులో సీఐడీ ముందుకు విచారణకు వచ్చాడు. ఇందులో సీఐడీ అనేక ప్రశ్నలు వేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కంటెంట్ ఎలా వచ్చింది, డబ్బులు ఎవరు ఇచ్చారు, ఎలా ఇచ్చారు, వాటిని ఏం చేశారు అనే కోణంలో అధికారులు ప్రశ్నించారు. దీనిపై ప్రకాశ్ రాజ్ స్పందిస్తూ.. తాను 2016లో జంగిల్ రమ్మీ యాప్ ను ప్రమోట్ చేశానని.. 2017లో బెట్టింగ్ యాప్స్ నిషేధిస్తూ చట్టం తెచ్చిన తర్వాత ప్రమోట్ చేయడం ఆపేశానంటూ తెలిపాడు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఇంత మంది ఎఫెక్ట్ అవుతారని అప్పుడు తనకు అవగాహన లేక చేశానని.. తెలిసిన తర్వాత ఎవరూ వాటి జోలికి వెళ్లొద్దని జూనియర్లకు చెబుతున్నట్టు ప్రకాశ్ రాజ్ వెల్లడించాడు. విచారణ అనంతరం ప్రకాశ్ రాజ్ మీడియాతో మాట్లాడారు. 2016లో ఓ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేశా. ఆ యాప్.. 2017లో గేమింగ్ యాప్‌గా రూపాంతరం చెందింది. నా ఒప్పందాన్ని అప్పుడు రద్దు చేసుకున్నా. తెలిసి చేసినా.. తెలియక చేసినా తప్పే కాబట్టి దీనిపై నేను క్షమాపణ కోరుతున్నా. సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలు అందజేశా. ఎంతోమంది యువత బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు. వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. కష్టపడితేనే ప్రతిఫలం ఉంటుంది.. కష్టపడితేనే డబ్బులు వస్తాయి కాబట్టీ అందరం కష్టపడి పని చేసుకుందాం. ఈ విషయంలో నన్ను క్షమించాలి. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు చేయనని ప్రకాశ్ రాజ్ తెలిపారు. బెట్టింగ్ యాప్‌లకు సినీతారలు, సెలబ్రిటీలు ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు ఠాణాల్లో కేసులు నమోదవడంతో వాటి విచారణకు సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్‌తోపాటు సినీనటులు రాణా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. అయితే సీఐడీ మాత్రం తెలిసి చేసినా, తెలియక చేసినా సరే తప్పే అని.. చర్యలు తప్పవని చెబుతోంది. గతంలో కూడా ప్రకాశ్ ఓ సారి విచారణకు వచ్చాడు. పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్ లో ఆయనపై కేసులు నమోదయ్యాయి. వాటన్నింటినీ సీఐడీకి బదిలీ చేశారు అధికారులు. త్వరలోనే మంచు లక్ష్మి, రానా కూడా సీఐడీ విచారణకు రాబోతున్నట్టు తెలుస్తోంది.



## పశు పోషణ మానవ జీవనానికి జీవనాధారం

– కోళ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**లోకేశ్వరం నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** దైనందిని జీవితంలో మానవ జీవనానికి పశు పోషణ చాలా అవసరమని దాని అనేక లాభాలు గడించవచ్చని ముదోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు బుధవారం రోజున లోకేశ్వర్ మండలంలోని నరసింహనగర్ తండాలో పీవీ నరసింహ రావు వెటర్నరీ యూనివర్సిటీ రాజేంద్రనగర్ హైదరాబాద్ గారి ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేస్తుందని ఆ పథకాలతో మనం సద్వినియోగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చని ఆయన అన్నారు రాజశ్రీ కోళ్ల పెంపకం తో ప్రతి లబ్దిదారునికి 20 పిల్లలు చొప్పున పంపిణీ చేస్తున్నందున ప్రభుత్వానికి సగటు ఒక మనిషికి 2500 రూపాయలు చొప్పున ఖర్చవుతుందని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వం అన్ని రకాలుగా సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఉపాధి పథకం ద్వారా 300 పైచిలుకు పనులు ఉన్నాయని ఆయన తెలిపారు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ కృష్ణ %వీ%ప్రసాద్ జిల్లా వైద్య అధికారి రాజేందర్ డాక్టర్ అనిల్ డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి ఏపిడి నాగవర్ధన్ నాయకులు రాజేష్ బాబు చిన్నారావు లక్ష్మణరావు సౌండ్ రమేష రవీందర్ రావు సోలాంకి భీమ్రావు ఆయా గ్రామాల సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీఓ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్...



**బెజ్జూర్ నవంబర్12(ప్రజా జ్యోతి) :** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీఓ గా నూతనబాధ్యతలను స్వీకరించిన గాజుల శ్రీనివాస్. ఇటీవలే వెలువడిన గ్రూప్ 2 ఫలితాల్లో ఎంపికయ్యారు. అధికారులు శాలువాతో సత్కరించారు. ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# దాంపత్యదీపం దేదీప్యంగా వెలగనిద్దాం

మహిళల సంరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయం





**నిర్మల్, నవంబర్ 12 ( ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఈరోజు భరోసా సెంటర్‌లో భరోసా కౌన్సెలింగ్ ద్వారా తిరిగి కలుసుకున్న అన్ని జంటలతో జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ వాణి ముఖ్య అతిధిగా విచ్చేసారు. జిల్లాలో తొలి మహిళా ఎస్పిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అంటూ నిర్మల్ పట్టణంలో భరోసా సెంటర్ ను ప్రారంభించి అక్కడ ఉద్యోగస్తులను నియమించుకుని అందరూ అందుబాటులో ఉండే విధంగా నిరంతరం ఎస్పి డా.జి. జానకి షర్మిల స్వీయ పర్యవేక్షణలో భరోసా కేంద్రమును షి టీమ్‌తో నడుపుచున్నారు. ఇక్కడ చిన్న చిన్న సమస్యలతో, క్షణికావేశంలో, చిన్న చిన్న మనస్పర్థలతో, కుటుంబ కలహాలతో దూరంగా ఉంటున్న కుటుంబ సభ్యులకు మరియు భార్య భర్తలకు భరోసా కేంద్రం లోని నిశ్నాతుల చేత, ఒక ఇన్స్పెక్టర్ మరియు మహిళా ఎస్ఐ పర్యవేక్షణలో కౌన్సెలింగ్ ఇప్పించటం జరుగును. వారు చెప్పిన మాటలు ఓపిగ్గా విని ఒక సారి చెపితే వినకపోతే మరల మరల పిలిపించుకొని వారిని ఒకటి చేయటమే ద్యేయంగా పని చేయటం జరుగుతుంది.వీరి కృషి ఫలితమే ఇప్పటి వరకు 110 జంటల కుటుంబ జీవితాలను నిలబెట్టటం జరిగింది. కలిసిన జంటల మరియు వారి కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు. వీరందరూ ఎస్పి గారి స్వీయ నేతృత్వంలో పని చేస్తున్న జిల్లా షి టీమ్ యొక్క సేవలను కొనియాడారు. ఓపికతో మా బాధలు వినటమే కాకుండా మమ్మల్ని ఒకటి చేయటానికి భరోసా సభ్యులు చేసిన కృషి మరువలేనిది అని కొనియాడారు. మా బాధలు మా కుటుంబ సభ్యులే వినేవారు కాదు, సమాజం లోని కొంత మంది సూటి పోటీ మాటలతో మానసికంగా హింసించేవారు. కానీ షి టీమ్ సభ్యులు ఓపికతో మా కుటుంబ పెద్దల్లగా విని ఇరువురుని సర్దిచేప్పటమే కాకుండా జీవితాంతం కలిసి ఉండేలా సూచనలు ఇవ్వటం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. మహిళల భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని, కొండంత ధైర్యాన్నిస్తూ, మహిళల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జిల్లా షి టీమ్ సేవలు అందిస్తుందని అన్నారు. జిల్లాలోని ఏ ప్రాంతమైనా సరే తప్పకుండా పోలీసులు ఇంటి వారిలాగా పరిగణించి ఏ సమస్య వచ్చినా చెప్పుకుంటే తప్పకుండా సమస్యకి పరిష్కారాన్ని చూపేలా ప్రయత్నం చేయడంలో నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం వంద శాతం పని చేస్తుంది అనే నమ్మకం మీలో కలగాలి ఎందుకంటే దాంపత్య జీవితం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు పంచే లాగా ఉండాలి తప్పితే సమస్యల వల్ల విడిపోయి దూరంగా ఉండడం ఇరువురికి ఎంత బాధని కలిగిస్తుందో ప్రతి ఒక్కరికి తెలుసు అని అందుకొరకై ఇలాంటి సమస్య వచ్చినా తప్పకుండా భరోసా సెంటర్ లోని షి టీమ్ సిబ్బందిని గాని లేదా జిల్లా ప్రధాన పోలీసు కార్యాలయంలో వచ్చి చెప్పిన కూడా తప్పకుండా తోడుగా ఉండి సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తామని హామీ ఇస్తున్నాను. అలా అని పోలీసులు వారి జీవన శైలి సైతం అందరికీ తెలిసిందే వృత్తి ధర్మానికి న్యాయం చేయాలని కోణంలో ఆలోచిస్తూ చాలా సందర్భాల్లో తమ సొంత కుటుంబాలకు కూడా ఇవ్వలేని సమయాన్ని నిర్మల్ జిల్లా ప్రజల కోసం కేటాయిస్తున్నారు అందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నాను.జిల్లాలో అన్ని ప్రదేశాలనుండి ముఖ్యంగా ముధోల్ మరియు భైంసా పరిసర ప్రాంతాల వారు నిర్మల్ కి రావటం కష్టంగా ఉంది ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ భైంసా లో కూడా ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ కోసం షి టీమ్ సిబ్బందిని ప్రతి బుధవారం భైంసా లోనీ క్యాంప్ ఆఫీసు లో కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నారు. దీని ద్వారా అక్కడి ప్రజల చాలా సంతోషంగా ఉన్నారు.ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్ లో నమోదైన పోక్సో మరియు అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు మొదలుకొని, చివరివరకు అన్ని తానై వెన్నంటి ఉంటూ, బాధిత మహిళలకు అండగా ఉంటుందని అన్నారు. మహిళలు మరియు పిల్లల పై జరిగే నేరాలను, హింసను తగ్గించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం అని కావున మహిళలు, యువతులు, బాలికలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.ఇక్కడ షి టీం సభ్యులు కూడా ఉన్నారని వారు బాలికల, మహిళల, విద్యార్థుల భద్రత, రక్షణ కొరకు పనిచేస్తున్నాయని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేసిన, మానసికంగా, శారీరకంగా హింసించిన, సోషల్ మీడియాలో ఫోటోలను మార్చి వేధింపులకు గురిచేసిన వారి వివరాలను షిటీమ్ పోలీసులకు సమాచారం ఇస్తే ఆకతాయిలను పట్టుకొని వారు మైనర్ గా ఉంటే కౌన్సిలింగ్ ఇవ్వడం, మేజర్ గా అయితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అని ఎవరైనా కొత్త వ్యక్తులు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, సూచించారు. ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, ఫోక్సో చట్టాల గురించి బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా, బాలలను అక్రమ రవాణా, బాలలను అక్రమ దత్తత లాంటివి చేయకూడదని ఇలాంటి అక్రమ రవాణాలు జరిగినట్టు మీకు దృష్టికి వస్తే వెంటనే జిల్లా షీటీమ్ నెంబర్ 8712659550 నెంబర్ కు, లేదా డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిధిగా శ్రీవాణి గారి చేతులమీదుగా జిల్లా షి టీమ్ సిబ్బంది కి ప్రశంస పత్రాలు ఇచ్చి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇనిస్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్.ఎస్ఐ లు, మహిళా ఎస్ఐ సుమాంజలి, జ్యోతిమణి, పెర్సిస్, సుప్రియ, శ్రావణి, జిల్లా పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, భరోసా సెంటర్ సిబ్బంది, షి టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ పీఎంశ్రీ ఎన్ఈపీ విధానాలను ఉపసంహరించుకోవాలి

– సిఐటియు నిర్మల్ జిల్లా మహాసభ తీర్మానం





**నిర్మల్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో ఈనెల 11, 12 తేదీల్లో సిఐటియు జిల్లా 2వ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలకు అధ్యక్షత వహించిన వారు రాజమణి, రాధా, గంగామణి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి మరియు రాష్ట్ర కోశాధికారి వంగూర్ రాములుపాల్గొన్నారు. సిఐటియుజిల్లా అధ్యక్షులు గంగామణి మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం మరియు పీఎం శ్రీ పథకాలు ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందన్నారు. ఈ విధానాలు అమలైతే అంగ న్వాడీ కేంద్రాలు స్వతంత్రత కోల్పోయి మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఐసిడిఎస్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పోరాటాలు కొనసాగి స్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విధానాలను తక్షణమే వ్యతిరేకించాలని, అసెంబ్లీలో ఎన్ఈపీ చట్టంపై వ్యతిరేక తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అంగన్వాడీ ఉద్యోగుల గ్రాట్యుటీ, పర్మినెంట్ హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం ద్వారా 28 జిల్లాల్లో 58 ప్రీ ప్రైమరీ కేంద్రాలు ప్రారంభించడానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని, ఇది ఐసిడిఎస్ ప్రైవేటీకరణకు దారితీస్తుందని విమర్శించారు. ఇప్పటికే 50 సంవత్సరాలుగా అంగన్వాడీ కేంద్రాలు ప్రీ–స్కూల్ విద్యనందిస్తున్న నేపథ్యంలో కొత్తగా బాటవాటికా పేరుతో కేంద్రాలు పెట్టడం అన్యాయం అన్నారు. ఐసిడిఎస్ వ్యవస్థను బలహీనపరచే మొబైల్ అంగన్వాడీ సెంటర్ విధానం కూడా రద్దు చేయాలని కోరారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి

– సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

– జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి





**నిర్మల్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈరోజు డా.బిఆర్, అంబేద్కర్ చౌక్ నుండి వివేకానంద చౌక్ వరకు 200 మంది విద్యార్థులతో నిరసన ర్యాలి, ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పీడిఎస్‌యు జిల్లా అధ్యక్షులుమహేందర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా దాదాపుగా 8 నుండి 9 వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు .రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా కూడా, విద్యా వ్యవస్థపై నిర్లక్ష్యం వహిస్తూ కాలయాపన చేస్తుందని అన్నారు. రియాంబర్స్ మెంట్ విడుదల కాక కళాశాలల నిర్వహణ కష్టమై ఇప్పటికే రాష్ట్రంలో పదుల సంఖ్యల్లో కళాశాలలు మూతపడ్డాయని తెలియజేశారు. దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో, విద్యాశాఖ మంత్రినీ కూడా నియమించలేని దౌర్భాగ్య స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు మరియు జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు ప్రతి నెలకు 500 రూపాయలు కాస్మొటిక్ చార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్, అనిల్, అద్విత్, గంగరాజు, ధ్రువ మరియు రెండు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ రగడ



**బోథ్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం జరిగిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ రసాభాసగా మారింది. స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంను అధికారులు ఏర్పాటు చేశారు. లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతున్న క్రమంలో వేదిక పైన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉండడంతో అక్కడే ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ అంశాన్ని లేవనెత్తారు. దీంతో ఇరు పార్టీల నేతలు ఒకరినొకరు దుమ్మెత్తి పోసుకున్నారు. అనంతరం తోపులాట జరిగి ఒకరినొకరు నెట్టుకోవడం జరిగింది. పరిస్థితిని గమనించిన పోలీసులు ఇరు పార్టీల నేతలను సముదాయించి గొడవ సద్దుమణిగేలా చేశారు. అనంతరం ఇరు పార్టీల నేతలు ఎంతకు తగ్గలేదు. తదనంతరము ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించి అక్కడే నినాదాలు చేశారు. ఇరు పార్టీల నేతల గొడవలతో అక్కడికి వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తలలు పట్టుకున్నారు.

# ఆవేశంఅదుపుచేస్తే ఆనందమే, సఖ్యతతోనే సంసారం సాఫీ

జిల్లా ఎస్పీ జానకి షర్మిల








**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12, (ప్రజాజ్యోతి) :** అహం ఆవేశం అదుపుచేస్తే సంసారం అరమరికలు లేకుండా సాఫీగా సాగుతుందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఉద్ఘాటించారు . జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రంలో మనస్పర్ధలు వీడి ఏకమైన దంపతులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమే పాల్గొని ప్రసంగించారు భరోసా కేంద్రం ద్వార చిన్న చిన్న పట్టించుకున్న వీడి 110 జంటలు ఏకమై తమ జీవితం నిలబెట్టుకున్నారని తెలిపారు. మహిళల భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని, కొండంత ధైర్యాన్నిస్తూ, మహిళల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జిల్లా షి టీమ్ సేవలు అందిస్తుందని అన్నారు. జిల్లాలోని ఏ మూలనున్న సమస్యనైన సరే పోలీసులు తమ ఇంటి వారిలాగా పరిగణించి దృష్టికి తెస్తే తప్పకుండా సమస్యకి పరిష్కారాన్ని చూపేలా ప్రయత్నం చేయడంలో నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం పని చేస్తుందని స్పష్టం చేశారు. దాంపత్య జీవితం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు పంచే లాగా ఉండాలి తప్పితే సమస్యల వల్ల విడిపోయి దూరంగా ఉండడం ఇరువురికి భారం బాధ కాకూడదని సూచించారు. ఏ సమస్య వచ్చినా భరోసా సెంటర్ లోని షి టీమ్ సిబ్బందిని గాని లేదా జిల్లా ప్రధాన పోలీసు కార్యాలయంలో వచ్చి చెప్పిన కూడా తప్పకుండా తోడుగా ఉండి సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తామని హామీ ఇస్తున్నాను. పోలీసులు వారి జీవన శైలి సైతం అందరికీ తెలిసిందే వృత్తి ధర్మానికి న్యాయం చేయాలని కోణంలో ఆలోచిస్తూ చాలా సందర్భాల్లో తమ సొంత కుటుంబాలకు కూడా ఇవ్వలేని సమయాన్ని నిర్మల్ జిల్లా ప్రజల కోసం కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. సంబంధిత యంత్రాంగాన్ని అభినందించారు. నిర్మల్ భరోసా కేంద్రంకు ముధోల్ మరియు భైంసా పరిసర ప్రాంతాల వారికి దూరం అవుతున్నందున జిల్లా ఎస్పీ భైంసా లో కూడా ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ కోసం షి టీమ్ సిబ్బందిని ప్రతి బుధవారం భైంసా లోనీ క్యాంప్ ఆఫీసు లో కౌన్సిలింగ్ ఏర్పాటు చేశామని వివరించారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్ లో నమోదైన పోక్సో మరియు అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసు స్టేషన్ లో కేసు నమోదు మొదలుకొని, చివరివరకు అన్ని తానై వెన్నంటి ఉంటూ, బాధిత మహిళలకు అండగా ఉంటుందని అన్నారు. మహిళలు మరియు పిల్లలపై జరిగే నేరాలను, హింసను తగ్గించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం అని కావున మహిళలు, యువతులు, బాలికలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్. తెలిపారు.ఇక్కడ షి టీం సభ్యులు కూడా ఉన్నారని వారు బాలికల, మహిళల, విద్యార్థుల భద్రత, రక్షణ కొరకు పనిచేస్తున్నాయని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేసిన, మానసికంగా, శారీరకంగా హింసించిన, సోషల్ మీడియాలో ఫోటోలను మార్చి వేధింపులకు గురిచేసిన వారి వివరాలను షిటీమ్ పోలీసులకు సమాచారం ఇస్తే ఆకతాయిలను పట్టుకొని వారు మైనర్ గా ఉంటే కౌన్సిలింగ్ ఇవ్వడం, మేజర్ గా అయితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అని ఎవరైనా కొత్త వ్యక్తులు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, సూచించారు. ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, ఫోక్సో చట్టాల గురించి బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా, బాలలను అక్రమ రవాణా, బాలలను అక్రమ దత్తత లాంటివి చేయకూడదని ఇలాంటి అక్రమ రవాణాలు జరిగినట్టు మీకు దృష్టికి వస్తే వెంటనే జిల్లా షీటీమ్ నెంబర్ 8712659550 నెంబర్ కు, లేదా డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిధి శ్రీవాణి చేతులమీదుగా జిల్లా షి టీమ్ సిబ్బంది కి ప్రశంసా పత్రాలు ఇచ్చి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇనిస్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్.ఎస్ఐ లు, మహిళా ఎస్ఐ పెర్సిస్, సుమాంజలి, జ్యోతిమణి, సుప్రియ, శ్రావణి, జిల్లా పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, భరోసా సెంటర్ సిబ్బంది, షి టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే ప్రతి పైసా ప్రజా ప్రయోజనార్థం వినియోగించాలి

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12, (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారానే గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం కమిషన్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో కమిషన్ సభ్యులు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల ఆర్థిక స్థితి బలోపేతం కావడం అత్యవసరమని తెలిపారు. నిధుల వినియోగం పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని, పంచాయతీలు, మున్సిపాలిటీలు ప్రజల ప్రాథమిక అవసరాలపై దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర నిధుల ద్వారా గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలన్నారు. ప్రజాస్వామ్యం ఫలాలు సామాన్య ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనానికి వినియోగించబడాలని పేర్కొన్నారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య పరిశ్రమ, అటవీ, చిన్నతరహా పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, మహిళా, శిశు సంక్షేమం వంటి రంగాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పునాదులని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో, సమగ్ర ప్రణాళికతో పనిచేస్తే స్థిరమైన గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. అనంతరం ఉమ్మడి జిల్లా పరిధిలోని పంచాయతీల ఆదాయం, వ్యయాల స్థితి, పన్నుల వసూళ్లు, నిధుల వినియోగం, పేదరిక నిర్మూలన, గ్రామీణ గృహనిర్మాణం, విద్యుత్, తాగునీటి సరఫరా, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలు అందజేశారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాకు వివిధ శాఖలకు ఆయా రూపాలలో వచ్చిన నిధులు, ఆదాయ వివరాలను ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కు వివరించారు. సమకూరుతున్న ప్రతి రూపాయిని ప్రజాప్రయోజనార్థం వినియోగిస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో వివిధ మార్గాలలో ఆదాయ పెంపునకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రజా ప్రయోజనార్థం వినియోగిస్తున్న నిధులకు సంబంధించి, సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ నిధుల వినియోగం పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టామని అన్నారు. తెలిపారు. అనంతరం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సభ్యులు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవిలను అధికారులు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు రాజర్షి షా, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు సోమ రాజేశ్వర్, ఫైజాన్ అహ్మద్, దీపక్ తివారి, పంచాయతీ రాజ్, శాఖ అధికారులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

– ఏఎస్ఐ రెడ్డి నాయక్



**దామరగిద్ద నవంబర్ 12(ప్రజాజ్యోతి):** ప్రస్తుతం సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తిగా అవగాహన కలిగివుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని బుధవారం దామరగిద్ద మండల కేంద్రంలోని స్థానిక భవాని మాత గుడి దగ్గర దామరగిద్ద ఎస్ఐ రాజు యాదవ్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రెడ్డి నాయక్ మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని ప్రజలకు సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబరు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రాములు మాట్లాడుతూ వివిధ సైబర్ నేరాల తీరును వివరిస్తూ వాటి పట్ల ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. ఫోన్లలో ఓటిపి ఓఎల్ఎక్స్ పేటిఎం గూగూల్ పే పోన్ పే కేవైసిలను అప్ డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు సందర్శించకూడదన్నారు. ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న ఆన్ లైన్ మోసాలు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగియుండి బంధువులకు స్నేహితులకు ప్రజలకు వివరించాలన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్ సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారని సెల్ ఫోన్లో వచ్చే లోన్ యాప్ ల జోలికి పోవద్దని ఆయన సూచించారు. సైబర్ నేరాలకు లోనైన బాధితులు వెంటనే పోలీస్ వారికి సంబంధిత వివరాలు అందిస్తే సంబంధిత అకౌంట్లను బ్లాక్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకట రాములు బుగ్గప్ప కృష్ణయ్య ప్రజలు తదితరులు ఉన్నారు.

# రైతులు నష్టపోకుండా నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయాలి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 12:** సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తి ఆరబెట్టుకుని వచ్చేలా సంబంధిత ఏఈఓ లు అవగాహన కల్పిస్తే, రైతులు నష్టపోకుండా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు. బుధవారం రోజున అలంపూర్ చౌరస్తా సమీపంలో ఉన్న వరసిద్ధి వినాయక జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. సీసీఐ నిబంధనల ప్రకారం 8 నుంచి 12% లోపు తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేస్తున్నందున రైతులు దాని ప్రకారం ఆరబెట్టుకుని తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం స్లాట్ బుకింగ్ విధానంలో ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేస్తుండగా, 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని, అకాల వర్షాలతో పత్తి దెబ్బతినడంతో తేమ ఎక్కువగా ఉన్న కొనాలని పలువురు రైతులు కలెక్టర్ ను కోరారు. ఇటీవలే ఈ విషయాన్ని వ్యవసాయ



శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాహనాల్లో రైతులు అమ్మేందుకు తీసుకొచ్చిన పత్తిని పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ జిన్నింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, సిసిఐ అధికారి రాహుల్ కలాన తదితరులు ఉన్నారు.

# మాదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 12 (ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా మదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో %=ఙా% గారి కి వినతి పత్రం ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్పష్టమైన సర్కార్ గెజిట్ ఎస్సీకమిషన్ మెమో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికి మదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ కులపత్రాలు జారీ చేయకుండా రెవెన్యూ అధికారులు రాజ్యాంగ విరుద్ధంగా మరియు అమానవీయంగా వ్యవహరిస్తున్నారని సంఘం తీవ్రంగా ఆక్షేపించింది మదాసి కురువ మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం విజ్ఞప్తిచేస్తూ రెవెన్యూ అధికారులు ఇకనైనా ముఖ్యమంత్రి గారి మాటలకు గౌరవం ఇచ్చి మదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ కులపత్రాలు తక్షణం జారీ చేయాలని కోరుతున్నారు అలాగే కులపత్రాల జారీని కోనసాగించకపోతే మదాసి కురువ మదారి కురువ సంఘం ఉద్యమం మరింత ఉదృతం చేస్తుందని హెచ్చరించింది లేనిచో ఈ నిర్లక్ష్యం వలన రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి మచ్చ తెచ్చే ప్రమాదం రెవెన్యూ అధికారుల పెనే మిగులుతుందని సంఘం స్పష్టం చేసింది మదాసి కురువ మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి హోదాలో కొల్లాపూర్ సభలో రెవెన్యూ అధికారులు కలెక్టర్లు సభా వేదిక పైనే ఉన్న సమయంలో మదాసి కురువలు మదారి కురువలు విద్యలో జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలి అని తమ ఆకంక్షను వ్యక్తం చేసిన విషయం అందరికి తెల్సిందే అయితే ముఖ్యమంత్రి గారి ఈ ఆశయానికి విరుద్ధంగా రెవెన్యూ అధికారులు మౌనం ప్రదర్శించడంఆందోళనకర విషయం స్పష్టమైన సర్కార్ గెజిట్ ఎస్సీ కమిషన్ మెమో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పోరాటానికి సిద్ధంగా ఉన్న మదాసి కురువ సంఘాలు నారయణ పెట జిల్లా అధ్యక్షులు %జ౧% వెంకటయ్య జిల్లా ప్రధాన కర్యదర్శి గడ్డం తిప్పణ్ణ నారాయణ పెట .య కే రములు .నియోజకవర్గం అధ్యక్షులు సింగారం కె హన్మంతు ఉపృధ్యక్షులు మాలె నర్సింహ గౌరవ అధ్యక్షులు వెంకటప్ప ప్రధాన కార్యదర్శి సిందు అమ్మ కోళ్ళ నర్సిమ్మా మడల అధ్యక్షలు భైయిరం కోండ వెంకటప్ప గ్రామ అధ్యక్షులు రమేష్ అది రెడ్డి మలెష్ కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలను గూడ్స్ వాహనాల్లో తరలిస్తే కఠిన చర్యలు తప్పవు: మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్








**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్12:** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మద్దూర్ టౌన్ లో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మద్దూరు పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహించి ప్రజలను,కూలీలను,చిన్న పిల్లలను గూడ్స్ వాహనాలలో రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ప్రజల రక్షణ,రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రజలను గూడ్స్ వాహనాల్లో తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. బుధవారం రోజు మద్దూరు టౌన్ లో కూలీలను తరలిస్తున్న 05 గూడ్స్ వాహనాలను పట్టుకుని జరిమానా విధించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ..రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి వాటిలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వానాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుసరించరాదని కోరారు. ప్రతి ఒక్కరు రవాణా నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు,ఆటోలు,టాక్సీల వంటివి వాడాలి అని మీ ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి అని గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని ఎస్ఐ తెలిపారు.

# న్యాయవాదుల పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే

**అడ్డాకుల. నవంబర్ 12 (ప్రజా జ్యోతి )** న్యాయవాదుల రక్షణ చట్టం కొరకై అలంపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు చేపట్టిన ఛలో హైదరాబాద్ బుధవారం కొత్తకోటకు చేరింది. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి న్యాయవాదుల పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున న్యాయవాదులకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి అడ్వకేట్ వెల్ఫేర్, ప్రొటెక్షన్ యాక్ట్ తేవాలని కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. న్యాయవాదుల రక్షణ చట్టంకు సంబంధించి గతంలో టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి నాడు ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి పనిచేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టానికి సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లును ఇప్పటికే రూపొందించడం జరిగిందని వివరించారు. న్యాయవాదుల రక్షణ హక్కు చట్టానికి సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లుపై ముఖ్యమంత్రి చర్చించి, రాబోయే అసెంబ్లీ శీతాకాల సమావేశాలలో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ పెట్టించి, బిల్లును ఆమోదింప చేసేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం కొత్తకోట మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# త్వరలో పేట పట్టణంలో ప్రభుత్వ వైద్య సేవలు



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 12 (ప్రజా జ్యోతి)** నారాయణపేట పట్టణ ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి ఆసుపత్రి ఏర్పాటు చేయించడంతో పట్టణ ప్రజలకు త్వరలో వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. గత కొన్ని నెలల క్రితం పట్టణంలో ఇంటిగ్రే టెడ్ మార్కెట్ భవనములో వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి మాట్లాడిన,హాస్పిటల్ నిర్వహణకు ఇంటిగ్రేటేడ్ మార్కెట్ స్థలం అణువుగా లేదని నివేదించడంతో 'పేట' పట్టణంలోని ప్రభుత్వ చిల్డ్రన్స్ హాస్పిటల్ లోనే వైద్య సేవలు అందించేందుకు ఎట్టకేలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అతి త్వరలో పట్టణ ప్రజలకు వైద్య సేవలు ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వ్యక్తిగత పి.ఏ చిట్టెం.మాధవ్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం,సీనియర్ నాయకులు గందే. చంద్రకాంత్,మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప,సతీష్ గౌడ్ లతో కలిసి బుధవారం వైద్యఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి బిక్షపతి,డాక్టర్. కె.మల్లికార్జున్ పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర ఉన్న ప్రభుత్వ చిల్డ్రన్స్ హాస్పిటల్ భవన సముదాయాన్ని పరిశీంచారు. రాబోయే పక్షం రోజుల్లో ఈ చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభయించడం జరుగుతుందని,హాస్పిటల్ లో రోజువారీగా ముగ్గురు ఎంబిబిఎస్ డాక్టర్లతో ఓ.పి వైద్య సేవలు మరియు పెషేంట్ లకు అవసరమైన మందులు అందించడం జరుగుతుందని, అదేవిధంగా అవసరమైన వారికి రక్త పరీక్షలు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాత్రి వేళల్లో అత్యవసర సేవలు అందించే విధంగా డాక్టర్లు ప్రతి రోజు ఈ హాస్పిటల్ లో అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. వైద్య సేవలు ప్రారంభించేందుకు గాను యుద్ధప్రతిపదికన అన్ని మౌలిక వసతులు సమాకుర్చడం కోసం అధికారులు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు.





**ప్రజల ఆరోగ్యం పై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ..**

**పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం.**

ఓ డాక్టర్ గా ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి ప్రజల ఆరోగ్యంపై చిత్త శుద్ధితో పనిచేస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం పేర్కొన్నారు. చిట్టెం.పర్ణిక రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే పేట ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందుతున్నాయన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున సుమారు 9 కోట్ల రూపాయలను మంజూరు చేయించారని,ఆ నిధులతో రాబోయే రెండు నెలల్లో ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న పాత ఏరియా ఆసుపత్రి భవనంను కూల్చి వాటి స్థానంలో ప్రసుతి సేవలు, చిన్న పిల్లలకు వైద్యం మరియు అత్యవసర వైద్యసేవలు అందించే విధంగా 30 పడకలతో కొత్త ఆసుపత్రి భవనాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు. గత పాలకులు పట్టణానికి దూరంగా జిల్లా ఆసుపత్రి నిర్మాణం చేపట్టిన నోరు మెదపలేదని,ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల దృష్టి మళ్ళించి రాజకీయంగా లబ్ది పొందాలనే ఉద్దేశ్యంతో ఆందోళనలను చేస్తూ స్వార్థ రాజకీయాలు చేస్తున్నారన్నారు. సీనియర్ నాయకులుగా నియోజకవర్గ గా అభివృద్ధికి సలహాలు ఇచ్చి ప్రోత్సహం అందించకుండా, ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం వారికి తగదన్నారు.

# నేహా పర్వీన్‌కి ఉత్తమ అవార్డు




**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 12:** జోగులాంబ గద్వాల పట్టణంలోని ప్రభుత్వ మైనార్టీ గురుకుల కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న నేహా పర్వీన్ కు మంగళవారం ఉత్తమ అవార్డు అందజేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో తెలంగాణ మైనార్టీ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులతో సన్మానించారు. అందులో భాగంగా గద్వాల పట్టణంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న నేహా పర్వీన్ ఆర్.ఎల్.సి ఖాజా బాబుద్దీన్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. విద్యార్థులను మరింత క్రమశిక్షణతో తీర్చిదిద్దాలని సూచించారు. ఉత్తమ వార్డు అందుకున్న సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు నేహా పర్వీన్ కు అభినందనలు తెలిపారు.

# శివ స్వాముల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాస్టర్ షేక్షావలి ఆచారి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 12:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి బుధవారం రోజున ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ గుంత రామలింగేశ్వర ఆలయంలో తెలుగు చిన్న కృష్ణ ఆధ్వర్యంలో శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారి ఆహ్వాన మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాండురంగ,తెలుగు వీరన్న,తెలుగు పార్లపల్లె రాముడు,తెలుగు రామకృష్ణ,దేవబండ, లక్ష్మన్న,శివ స్వాములు పాల్గొనడం జరిగింది.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 12:** అలంపూర్ మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ బుధవారం రోజున పరిశీలించారు. మొక్కజొన్న గింజలను పరిశీలించి రైతులతో మాట్లాడారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నకు క్వింటాలుకు రూ.2400 చెల్లించడం జరుగుతుందని,రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు చేశాక రైతులకు డబ్బులు వెంటనే చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మానవపాడు తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ. భూభారతి,సాదాబైనామ దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మానవపాడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు దస్త్రాలను పరిశీలించారు. మండలంలో 508 సాదాబైనామ,60 భూభారతి దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంతో వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. కార్యాలయంలో మిగిలిన కార్యకలాపాలు సజావుగా చేస్తుండడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. తహసిల్దార్ జోషి శ్రీనివాస శర్మ,ఉప తహసిల్దార్ కరుణాకర్,కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలి

• మండల స్థాయి సమీక్షలో తాసిల్దార్ శ్వేత, ఏవో పెద్ది వాసుదేవ రెడ్డి

**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 12 :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని తాసిల్దార్ కె శ్వేత,మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో వరి ధాన్యం కొనుగోలు పై మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల తహసీల్దార్ కే శ్వేత,మండల వ్యవసాయ శాఖ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ జగన్,ఐకెపి ఏటీఎం కుమార స్వామి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, వరి కోత యజమానులకు ధాన్యం కోత కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్వేత మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు అయిన నీడ సౌకర్యం, ఎలక్ట్రానిక్ తూకం మెషిన్, తాగు నీరు, టార్పా లిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వాస్ దేవా రెడ్డి మాట్లాడుతూ వరి కోత సమయంలో వరి కోత మిషన్ బ్లోయర్ ఆన్ లో ఉండాలని,మెషిన్ ఆర్ పి ఎం- 19 లేదా 20 ఉండాలని,గేర్ పొసిషన్ %ఔ% నుండి %జు% కు ఉండే విధంగా వరి కోతలు చేయాలని, తద్వారా తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం వస్తుందని, కావున వరి కోత యజమానులు, రైతు సోదరులు ఈ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ వరి క్వింటాల్ కు 2389 రూపాయలు, కామన్ రకం 2369 రూపాయలు మరియు సన్న ధాన్యంకు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందని రైతులకు సూచించారు.కావున రైతు సోదరులు నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 లోపు ఉన్నవి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మాళవిక, ప్రవళిక, గోవర్ధన్, నాగరాజ్, ప్రవీణ్, సొసైటీ సంతోష్, శ్రీకాంత చారి,ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## గుప్త నిధులు తవ్వుటకు ప్రయత్నిస్తున్న నలుగురిపై కేసు నమోదు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గుట్టల గ్రామ శివారులో కొంతమంది అనుమానితులు కొన్ని పరికరాలతో గుప్త నిధుల కోసం తవ్వుటకు ప్రయత్నిస్తున్నారని సమాచారంతో మహదేవపూర్ పోలీసులు అక్కడికి చేరుకొని ఎల్కేశ్వరం,సూరారం, గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రెండు గడ్డపారలు, ఒక గంప 10 నిమ్మకాయలు స్వాధీనం చేసుకున్నారు. కొంతమంది వ్యక్తులు పరారీలో ఉన్నారని ఎలేకేశ్వరం,సూరారం గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

## నవంబర్ 15న హలో బిసి చలో కామారెడ్డి
# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

బీసీ సంఘం నాయకులు జనగాని లక్ష్మీనారాయణ



**ఎల్కతుర్తి నవంబర్ 12 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో నవంబర్ 15న కామారెడ్డి లో నిర్వహిస్తున్న బీసీ అక్రోష సభ కరపత్రాన్ని బిసి సంఘం మండల నాయకులు జనగాని లక్ష్మీనారాయణ బత్తిని శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికార పార్టీ గతంలో కామారెడ్డి కేంద్రంగా కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతిఏటా 20 వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న బడ్జెట్ కేటాయింపు కేవలం 9,200 కోట్లు మాత్రమే కేటాయించి ఖర్చు మాత్రం 2068 కోట్లు చేయడం దురదృష్టకరమన్నారు జనాభా దమాషా ప్రకారం బీసీలకు న్యాయం చేయడం కోసం ఏ రాజకీయ పార్టీ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో బీసీల న్యాయమైన డిమాండ్స్ అయిన విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ పై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చట్టం చేసి రాజ్యాంగ రక్షణకై తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి దీని కొరకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష నాయకులతో కేంద్ర ప్రభుత్వంపై చిత్తశుద్ధితో పోరాడి రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో 9వ షెడ్యూల్లో చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన పోరాటం చేయాలన్నారు అదేవిధంగా ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఏటా 20 వేల కోట్లు బీసీ సబ్ ప్లాన్ కు కేటాయించి చిత్తశుద్ధితో ఖర్చు చేయాలి అన్ని కార్పొరేషన్ నామినేటెడ్ పదవులలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా ఇవ్వాలన్నారు. ఈ న్యాయమైన డిమాండ్ల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి పై బీసీ ప్రజలంతా పోరాటానికి సిద్ధమవుతూ కామారెడ్డి లోనే బీసీ ఆక్రోష సభను నవంబర్ 15న నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు ఎల్కతుర్తి మండలంలోని బీసీ ప్రజలంతా తరలిరావాలని ఈ సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు బొంకూరి రాజు, ఎల్తూరి రాజేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రేణికుంట్ల సాంబయ్య,దళిత నాయకులు ఎర్ర ప్రకాష్, జన్ను రమేష్, మరియు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ భూభారతి సాదా బైనామ దరఖాస్తుల పరిశీలన

- భూ సంబంధిత ప్రజాసేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ






**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు.భూ భారతి, సాధాబైనామా దరఖాస్తుల పరిశీలనలో వేగం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహదేవపూర్ తహసీల్దార్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన పరిశీలన నివేదిక ఉండాలని తిరస్కరణ జరిగితే, సవివరమైన కారణాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. పౌరులకు ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, భూ సంబంధిత ప్రజా సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ మాయాంగ్ సింగ్, తహసీల్దార్ రామారావు, నాయబ్ తహశీల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు నిర్వాహకులు ఎలాంటి అక్రమాలకు పాల్పడొద్దు, ఎమ్మెల్యే



**శాయంపేట నవంబర్ 12 ప్రజాజ్యోతి :** వడ్ల కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఎలాంటి అక్రమాలకు పాల్పడద్దని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని గట్ల కనపర్తి, మాందారిపేట, పత్తిపాక, శాయంపేట, మైలారం, జోగంపల్లి, పెద్దకోడపాక గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి గిట్టుబాటు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని అన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. రైతులకు సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలను అందించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం మహేందర్,తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో ఫణిచంద్ర, నాయకులు పాల్గొన్నారు.

## మహా రుద్ర యాగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి





**పరకాల, నవంబర్ 12, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణ కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నవంబర్ 17న సోమవారం నిర్వహించనున్న మహా రుద్ర యాగ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి, ఫైర్ సేఫ్టీ, అన్నదానం, వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.యాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారాలు అందజేస్తానని అన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## బీసీ బిల్లు ధర్మపోరాట 3వ రోజు దీక్ష ప్రారంభించిన సోద రామకృష్ణ





**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12, (ప్రజాజ్యోతి) :** కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డిఎల్‌సి ప్రాంగణంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న "బీసీ బిల్లు ధర్మపోరాట" మూడవ రోజు దీక్షను ఆల్ ఇండియా వాల్మీకి యూత్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సోదా రామకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రాజ్యాంగబద్ధంగా న్యాయమైన వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలంటూ, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లును పార్లమెంట్‌లో పాస్ చేసి తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని కోరారు.దీక్ష కార్యక్రమానికి రాష్ట్ర బీసీ జేఏసీ ఉపాధ్యక్షుడు ఊరగాని యాదగిరి గౌడ్, కేయూ కౌన్సిల్ సభ్యుడు జేఏసీ చైర్మన్ చిర్ర రాజు గౌడ్, బీసీ నాయకులు తుపాకుల రవి, విద్యావంతులు తదితరులు హాజరయ్యారు.

# వైన్స్ షాపుల సిండికేట్ దందా..బేరసారాలు..?

- మండలంలో కాపులకనపర్తి01 సంగెంలో02 మద్యం షాపులు
- సిండికేట్ గా ఏర్పడి వ్యాపారం చేస్తే..లాభాలు పుష్కలం
- సిండికేట్‌ల కారణంగా అందరూ బాగానే ఉంటారు కానీ..అంతిమంగా నష్టపోయేది మద్యం తాగేవాళ్లే
- సిండికేట్ నిర్వాహకులకు ఇటు అధికారులు అటు పొలిటికల్ సపోర్ట్..?





**సంగెం, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** మండలంలో ఇప్పుడు ఎక్కడ చూసినా.. కొత్తగా ఏర్పడే మద్యం దుకాణాల పైనే చర్చ జరుగుతోంది. ఇందుకు ప్రధాన కారణం సిండికేట్ దందా. అవును ప్రస్తుతం మండల కేంద్రంలో సిండికేట్ దందా గూర్చి బేరసారాలు కుదుర్చుకుంటున్నారు. వీరికి అధికార పార్టీ నేతలు సహకరిస్తున్నారనే గుసగుసలు వినిపి స్తున్నాయి. కొత్త బ్రాండ్లు, మద్యం రేట్ల విషయం ఎలా ఉన్నా.. ఇప్పుడు సంగెం మండలంలో ఇష్యూ అంతా సిండికేట్‌ల చుట్టూ తిరుగుతోంది. సిండికేట్ అంటే.. లోకల్‌గా కొంతమంది కలిసి గ్రూప్‌గా ఏర్పడతారు. వారు వైన్ షాపుల కోసం టెండర్ వేస్తారు.లాటరీలో వారికి షాపులు దక్కితే.. వారనుకున్న విధంగా వ్యాపారం కొనసాగిస్తారు. సంగెం మండలంలో ఎక్కడా పూర్తిస్థాయిలో వైన్ షాపులు సిండికేట్ వ్యాపారు లకు దక్కలేదు. దీంతో షాపులు దక్కించుకున్న వారితో బేరాలు కుదుర్చు కుంటున్నారు. సిండికేట్‌గా ఏర్పడి వ్యాపారం చేస్తే..చాలా లాభాలు ఉంటాయని వ్యాపారులు నమ్ముతారు. అందరినీ విరి గుప్పిట్లో పెట్టుకొని వ్యవహారం నడిపిస్తారు. అధికారులు మొదలు.. అందరూ విరి చెప్పు చేతల్లో ఉంటారు. సంగెం మండలంలో కాపులకనపర్తిలో ఒక్కటి, సంగెం మండల కేంద్రంలో రెండు మద్యం షాపులు ఉన్నాయి. అక్కడ కొందరు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి టెండర్లు వేశారు. వీరికి అన్ని షాపులు దక్కలేదు కాబట్టి.. వైన్స్ వచ్చిన వారిని సిండికేట్ లోకి ఆహ్వా నిస్తారు. కుదరకపోతే. ఆ మద్యం దుకాణాన్ని లీజుకు తీసుకుంటారు. ఇలా అన్ని షాపులను తమ ఆధీనంలోకి తెచ్చుకుంటారు. అలా తెచ్చు కున్న తర్వాత కొన్ని రోజులకు దందా స్టార్ట్ చేస్తారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తారు. వారికి పోటీ ఉండదు కాబట్టి..అన్ని షాపుల్లో అదే రేటు ఉంటుంది. సిండికేట్‌ల కారణంగా బెల్టు షాపులు విచ్చలవిడిగా పెరిగిపోతాయి. బెల్టు షాపుల నిర్వాహకులు కూడా వీరి దగ్గర నుంచే సరుకు తీసుకెళ్లాలా హుకుం జారీ చేస్తారు. వేరే దగ్గర స్టాక్ తీసుకొస్తే..అధికారులతో కేసులు పెట్టిస్తారు. ఒకవేళ బెల్టు షాపుల నిర్వాహకులు వచ్చి సరకు తీసుకెళ్లే పరిస్థితి లేకపోతే..ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి..వీరే మద్యం డెలివరీ చేస్తారు. అందుకు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తారు. ఫలితంగా గ్రామాల్లో మద్యం ధరలు ఎమ్మార్పీ కంటే ఎక్కువగా ఉంటాయి. సిండికేట్ ఏర్పాటు కారణంగా..అన్ని వైన్ షాపులకు సమాన లాభాలు దక్కుతాయి.రద్దీ ఎక్కువ ఉన్న షాపులు.. తక్కువ ఉన్న షాపులకు సమాన వాటా ఉంటుంది. దీంతో ఎక్కువ రద్దీ ఉన్న షాపులు దక్కించుకున్న వారు నష్టపోతారు. సిండికేట్ నిర్వాహకు లకు ఇటు అధికారులు,అటు పొలిటికల్ సపోర్ట్ కామన్‌గా ఉంటాయి. దీంతో ఎక్కువ ధరకు మద్యం విక్రయించినా..చూసీచూడనట్టు వదిలేస్తారు. సిండికేట్‌ల కారణంగా అందరూ బాగానే ఉంటారు కానీ..అంతిమంగా నష్టపోయేది మద్యం తాగేవాళ్లే.

## బాల్య మిత్రుని కుటుంబన్నీ పరామర్శించి, ఆర్థిక సహాయం

అందించిన చిన్ననాటి స్నేహితులు



**రాయపర్తి, నవంబర్ 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బండారి రాజు భార్య బండారి రమ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బండారి రాజు బాల్య మిత్రులు 1997-98 బ్యాచ్ 10 తరగతి విద్యార్థులు బుధవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మిత్రుని కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో చెన్నబోయిన రవి, ఎండీ రఫీ, అఫ్రోజ్, జేరిపోతుల యాకన్న, పికర్ణాకర్ రెడ్డి, మొహమ్మద్ ఫెరోజ్, జొ నుగోని శ్రీనివాస్, దురిశెట్టి యాకయ్య అతదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కొనుగోలు కేంద్రంలో గుండెపోటుతో మరణించిన అమాలి కార్మికుని కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలి



• ప్రభుత్వం స్పందించకుంటే జిల్లా వ్యాప్తంగా ఐకెపి కొనుగోలు కేంద్రాల పనులు బందు పెట్టి ఆందోళనలు చేపడతాం

• హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు

**జనగామ, జఫర్ గడ్ నవంబర్ 12 ప్రజాజ్యోతి :** రఘునాథపల్లి మండల కేంద్రం ఐకెపి కొనుగోలు కేంద్రంలోహమాలి పనిచేస్తుండగా ఈ రోజు పని ఒత్తిడితో గుండెపోటుకు గురై మరణించిన హమాలి కార్మికుడు మామిడాల ఆగులు కుటుంబానికి ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలలలో హమాలి కార్మికులకు భద్రత కరువైందన్నారు తీవ్రమైన పని ఒత్తిడి మూలంగానే హమాలి కార్మికుడు మామిడాల ఆగులు మరణించారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు జిల్లాలో ఐకెపి నిర్వహణ చూస్తున్న సంబంధిత అధికారులు హమాలి కార్మికుడు మరణిస్తే ఏమి పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు జిల్లా కలెక్టర్ గారు స్పందించాలి. బాధిత కుటుంబానికి న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలి. బాధిత కుటుంబానికి న్యాయం చేయకుంటే జిల్లా వ్యాప్తంగా ఐకెపి హమాలి పనులు బందు పెట్టి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## కుట్టు మిషన్ ట్రైనింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కుట్టు మిషన్ ట్రైనింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించరు.50 మంది సంఘ సభ్యులకు నేటి నుండి శిక్షణను ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్టు వివరించారు. కుట్టు మిషన్లు పొందిన మహిళలు కుట్టుటలో నైపుణ్యం నేర్చుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, కాటారం సబ్ కలెక్టర్ మయాంగ్ సింగ్, స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, ఎంపీడీవో రవీంద్రనాథ్, సిడిపిఓ రాధిక, సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతయ్య, మాజీ ఎంపీపీ రాణి భాయ్, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట కోతలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన



**టేకుమట్ల నవంబర్ 12 ప్రజాజ్యోతి :** టేకుమట్ల మండల తహసిల్దార్ కార్యాలయంలో వరి కోతలు, ధాన్యం కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల విధానాలపై మండలంలోని వరి కోత మిషన్ యజమానులకు మరియు ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలు వ్యవసాయ విస్తరణ అధికారులకు మండల వ్యవసాయ అధికారిని మెరుగు కళ్యాణి,తహసిల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి కళ్యాణి మాట్లాడుతూ కోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్ తప్పనిసరిగా వాడాలని మిషన్ వేగం స్థిరంగా ఉండాలని ధాన్యంలో తాలు మట్టి గడ్డి లేకుండా నాణ్యమైన ధాన్యం వచ్చేవిధంగా చేయాలని సూచించారు. అదేవిధంగా రైతులు వరి ధాన్యాన్ని విధిగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని 17% తేమ మించకుండా చూసుకోవాలని రైతులకుతెలియజేశారు.సెంటర్ ఇన్చార్జీలు వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్ ఇచ్చిన ధాన్యానికి మాత్రమే గన్ని బ్యాగులు ఇవ్వాలని సెంటర్లో రిజిస్టర్లు తప్పకుండా పెట్టాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జీలు, హార్వెస్టర్ యజమానులు, రైతులు,వ్యవసాయ విస్తరణ అధికారులు రాహుల్, భరత్, అరుణ్‌లు పాల్గొన్నారు.

# రబీ సీజన్ కు యూరియా కొరత లేదు

## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన ఏడీఏ రమేష్ బాబు

**తుంగతుర్తి, నవంబర్ 12,(ప్రజా జ్యోతి):** వచ్చే రబీ సీజన్ కు యూరియా కొరత లేదని 100 నుండి 120 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని యూరియా కొరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్





బాబు తెలిపారు. బుధవారం మండల కేంద్రం లోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో స్టాక్‌ను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్సును పరిశీలించారు. ఎరువుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. ఎరువులను పీఓఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని, రైతుల వివరాలు పూర్తిగా నమోదు చేయాలన్నారు.రైతులు ఆధార్ కార్డు తీసుకున్న తర్వాతే ఎరువులు విక్రయించాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని ఆయన దుకాణ యజమానులకు స్పష్టం చేశారు.ఫెర్టిలైజర్ నిర్వాహకులు అక్రమాలు చేసిన కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎలాంటి షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి : సీపీఎం.

**నడిగూడెం ,నవంబర్ 12, ప్రజా జ్యోతి**
వరి,పత్తి రైతులకు మద్దతు ధర లభించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని ముందా తుఫాను వలన నష్టపోయిన వరి,పంట రైతులకి పత్తి పంట రైతులకి 40 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు కోరారు.బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోనీ సిపిఎం కార్యాలయంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన



సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ సిసిఐ నిబంధనలు సడలించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు చేయాలన్నారు.కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ లో అనేక టెక్నికల్ సమస్యలు తలెత్తి రైతులు అగచాట్లు పడుతున్నారని,కిసాన్ కఫాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవసాయ సీజన్ లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా పత్తి పంట పొలాల్లో వర్షం నీరు నిల్వ ఉండి మొక్కలు,వేర్లు నీరుతో చిచ్చు పడి,ఆకులు రాలి,కాయలు నల్లబారి పంట దిగుబడి మూడో వంతుకి పడిపోయిందని, తేమశాతం నిబంధనలు , ఎకరాకు ఏడు క్వింటాళ్ల కొనుగోలు నిబంధన, నాణ్యత ప్రమాణాలు సడలించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ 8110 పత్తి రైతులకు అందించాలని అన్నారు.వరి పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి 40 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని, అధికారులు సరైన రిపోర్ట్ అందించలేదని అన్నారు.ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, సింగిల్ విండో డైరెక్టర్, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న,నాయకులు షేక్ లతి ఫ్ బాబు,షేక్ సైదా షేక్హుస్సేన్,పిచ్చయ్య, వీరయ్య,బొడ్డు వెంకటనారాయణ, వీరబోయిన సైదులు, కెసగాని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం!

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి ఎస్సై నవీన్ కుమార్

**అనంతగిరి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి):** రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చు క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దు కోవడానికి రాజీమార్గమే రాజమార్గం కనుక నవంబర్ 15న శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అనంతగిరి మండల ఎస్సై నవీన్ కుమార్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.జాతీయ లోక్-అదాలత్ ను ఉద్దేశించి ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని,అనవసర గొడవలకు,పట్టింపులకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని మండల వ్యాప్తంగా నమోదైన,చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రాజీపడదగిన కేసుల్లో ఇరువర్గాల మధ్య పరస్పర అవగాహనతో పరిష్కారం కనుక్కోవడం వల్ల సమయం,ధనం,శ్రమ ఆదావుతుందని తెలిపారు.రాజీ ద్వారా అందరికీ న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాద్యతగా వ్యవహరించి,రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి,వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చేసుకోవాలన్నారు.జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని తెలిపారు.



# ఫార్మసీ విద్యతో అపారమైన అవకాశాలు

## - విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ. దాసేశ్వర రావు

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి)** ప్రపంచవ్యాప్తంగా ఫార్మసీ విద్యతో విద్యార్థులకు అపారమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ. దాసేశ్వర రావు అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో ఉన్న విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం బీ-ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మాట్లాడుతూ.. తమ యూనివర్సిటీలో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. నేడు ఫార్మా రంగం ప్రాధాన్యత మరింత పెరిగిందని, ఫార్మసీ విద్య అభ్యసించిన వారికి అవకాశాలకు ఢోకా లేదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఫార్మా రంగం విస్తరణ, కొత్త ప్రాజెక్టుల కారణంగా ఉపాధి మార్గాలు మరింత విస్తృతమవుతాయని చెప్పారు. ఫార్మసీ




చదివిన విద్యార్థులు ఆస్పత్రుల్లో ఫార్మాసిస్టులుగా మరియు అనలిటికల్, పరిశోధన, అభివృద్ధి, మెడికల్ రేటింగ్స్, డేటా అనాలిసిస్ విభాగాలతోపాటు ప్రభుత్వ రంగంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌లు, మెడికల్ అండర్ రైటర్‌లుగా ఉద్యోగాలు సొంతం చేసుకోచ్చన్నారు. అలాగే పీహెచ్‌డీతోపాటు పోస్ట్ డాక్టోరల్ కోర్సులు అభ్యసించి పరిశోధన దిశగా అడుగులు వేయొచ్చని, అధ్యాపక వృత్తిలోనూ స్థిరపడొచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాలకీడు మండలంలో మంత్రి ఉత్తమ్ పర్యటన

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**పాలకవీడు, నవంబర్ 12(ప్రజా జ్యోతి):** పాలకీడు మండలం లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పలు



అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం శంకుస్థాపన లు చేశారు. మండలంలోని ముసి ఒడ్డు సింగారంలో 01.08 కోట్లతో ముసి ఒడ్డు సింగారం నుండి రోల్లవారిగూడెం బిటి రోడ్డు శంకుస్థాపన, ఎల్లాపురం లో 33/22 కెవిఎ సబ్‌స్టేషన్ శంకుస్థాపన, బెట్ట తండా నుండి శూన్య పహాడ్ బీటీ రోడ్డు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఒక్క సీజన్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండించిన రాష్ట్రము తెలంగాణ అని, ప్రభుత్వమే 80 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 25 వేల కోట్ల రూపాయలతో సేకరించటం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎఫ్ సి ఐ నిబంధనల మేరకు తేమ శాతం 17 రాగానే ధాన్యం కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో రైతుల అకౌంట్లో మద్దతు ధర తో కలిపి బోనస్ డబ్బులు చెల్లించడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు. మొంథా తుఫాన్ వల్ల రాష్ట్రంలో అధిక వర్షాలు కురవవడంతో ధాన్యం తడిచిందని, తడిచిన ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తేమ కొలిచే మిషన్లు,ప్యాడి డ్రైయర్సు, ప్యాడి క్లీనర్స్,టార్పాలిన్లు లాంటి అన్ని మౌలిక వసతులు కల్పించటం జరిగిందని ,రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధరతో పాటు,500 రూపాయల బోనస్ పొందాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, మాజీ జడ్పిటిసి మాలోత్ మోతిలాల్ బుజ్జి నాయక్,బెల్లంకొండ నరసింహారావు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఐకెపి సెంటర్ ను ప్రారంభించాలంటూ తాహాసిల్దార్ కు సిపిఎం వినతి

**దామరచర్ల, నవంబర్ 12,( ప్రజాజ్యోతి ):** దామరచర్ల మండల కేంద్రంలో ఐకెపి సెంటర్ ఓపెన్ చేసి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలంటూ బుధవారం రైతు సంఘం నాయకులు తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. మార్కెట్ యార్డులో రైతులకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కంప చెట్లు పిచ్చి మొక్కలు రాళ్ళకుప్పలతో నిండిపోయి ఉండటంతో రైతులు ధాన్యం ఎక్కడ పోసుకోవాలో తెలియక అల్లాడుతున్నారన్నారు. తాగునీరు,కరెంటు లేకపోవడంతో విషెస్ సర్పాలతో సహవాసం



చేయాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. అకస్మాత్తుగా వర్షాలు వస్తే దాన్యంపై కప్పేందుకు పట్టాలు కూడా సరిగా లేవని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రారంభం కాకపోవటంతో మిల్లర్స్ వద్దకు ధాన్యాన్ని తీసుకువెళ్తే సిండికేట్ గా ఉన్న మిల్లర్స్ రేటు తగ్గించి రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. మంగళవారం ఒక్కరోజే 1 మంగళవారం ఒక్కరోజే క్వింటాకు 150 నుండి 200 రూపాయల వరకు రేటు తగ్గించడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, కాంటావేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని, ప్రభుత్వం కల్పించే బోనస్తోపాటు ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి కోటిరెడ్డి, దయానంద్, కాజా మొయినుద్దీన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న జరిగే యాదవుల సదర్ సమ్మేళనం ను విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ, నవంబర్ 12,( ప్రజాజ్యోతి ):** ఈ నెల 17న నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాలలో జరగనున్న యాదవ సదర్ సమ్మేళనం కార్యక్రమంను విజయవంతం చేయాలని సమ్మేళనం నిర్వహకులు, యాదవ బలగం జిల్లా అధ్యక్షుడు మేకల యాదన్న యాదవ్, కార్యనిర్వాహకుడు దొంగరి శివ కుమార్ యాదవ్ లు కోరారు. బుధవారం స్థానిక బీసీ భవన్ లో సదర్ సమ్మేళనం వాల్ పోస్టర్లు ఆవిష్కరించిమాట్లాడారు. యాదవ సంస్కృతి, సంప్రదాయాలు వివరించేందుకు నిర్వహిస్తున్న ఈ



కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో యాదవ సోదరులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేగొండి మురళి యాదవ్, దాసరాజు జయరాజు, చింతలచెరువు లింగయ్య యాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాలోత్ దశరథ నాయక్, సామాజికవేత్త డాక్టర్ రాజు, చిర్ర మల్లయ్య , జవాజి సత్యనారాయణ, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చిరంజీవి,ఊరుబండి శీను యాదవ్,చిమట శ్రీనివాస్ యాదవ్,కొండారాంబాబు, క్రాంతి, దారం మల్లేష్, బిక్షం,లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాల ధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ

**అనంతగిరి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి):** తెలంగాణా శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ ముప్పై ఏడవ (37) రోజు సుమారుగా 360 మందికి పైగా స్వాములు బిక్ష





స్వీకరించినారు. ఈనాటి కార్యక్రమంనకు దాతలుగా కోదాడ వాస్తవ్యులు మాధవరపు భూపతిరావు దంపతులు(అనురాగ్ కాలేజ్), కోదాడ వాస్తవ్యులు పొలగాని ప్రసాద్ దంపతులు మరియు సంతోష్,కృష్ణ తేజ, వరీణ్యా మరియు అమెరికా వాస్తవ్యులు ఆదిత్య,స్ఫూర్తి దంపతులు వ్యవహరించినారు. ఇట్టి కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి, ఆశీర్వాదం స్వామి,సాగర్ ,పందిరి వీరయ్య,జగిని ప్రసాద్,నామ నరసింహారావు,కొండపల్లి వేబుగోపాల్రావు,కిషన్ రావు పాలిక నరసింహారావ,గాదం శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో అన్నదానం

**కోదాడ టౌన్,నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణ పరిధిలో గల సెనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో భట్టు ప్రియాంక జన్మదినం సందర్భముగా ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ ఛైర్మెన్ భట్టు శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు అనాథ పిల్లలకు ఈ రోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవా



కార్యక్రమాల్లో బట్టు ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ సమాజ సేవా కార్యక్రమంలో ముందుంటుందని అన్నారు అనాధ పిల్లలకు బీదవారికి చేయూతనిస్తూ ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టు ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ ఛైర్మెన్ భట్టు శ్రీనివాస్ ,వారి సతీమణి భట్టు లీలాబాయి, కుమారులు భట్టు కేవల్ పంత్, భద్రీ పంత్ , కోడలు సిరి పద్మ, డుంగ్రోత్ లాలు ,భట్టు వెంకటేశ్వర్లు ,భట్టు శివాజీ , రత్నావత్ తిరుమల్ లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సకాలంలో రుణాలు మంజూరు చేసి వీధి వ్యాపారుల అభివృద్ధికి సహకరించాలి

## బ్యాంకర్ల ను కోరిన మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్

**మిర్యాలగూడ, నవంబర్ 12,( ప్రజాజ్యోతి ):** వీధి వ్యాపారుల అభివృద్ధి కోసం సకాలంలో రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు మున్సిపల్ కమిషనర్ జి.



శ్రీనివాస్.బుధవారం మున్సిపల్ కార్యాలయం లోని కమిషనర్ ఛాంబర్ లో పట్టణస్థాయిబ్యాంకర్స్ కమిటీ సమావేశము ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వీధి వ్యాపారులకు చేయూతనందించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీఎం స్వానిధి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రుణాల విషయంలో బ్యాంకర్లు సహకరించాలన్నారు.15వేల రుణం సకాలంలో చెల్లించినవారికి 25 వేలు, ఆ తర్వాత 50 వేల రూపాయల రుణాలు వీధివిక్రయిదారులకు విధిగా సమయానికి రుణముగా మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది రుణాల బకాయిలను పూర్తిగా రికవరీ చేయాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఉన్నటువంటి వీధి విక్రయదారులు అర్హత ఉండి ఇంకా అప్లై చేసుకొని వారు మున్సిపల్ కార్యాలయం లోని మెప్మా సెక్షన్ లో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో మెప్మా జిల్లా కోఆర్డినేటర్ కె శివాజీ నాయక్, టిఎంసి బక్కయ్య, సి ఓ లు శ్రీనివాసు,వెంకటేశ్వర్లు, సతీష్, వివిధ బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ఆఫీస్ లో ఏటిఎం సదుపాయం సద్వినియోగం చేసుకోవాలి

## పిఓ బాణావత్ ప్రతాప్ నాయక్

**మిర్యాలగూడ, నవంబర్ 12,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు ఏటిఎం సదుపాయం ఉన్నదని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పోస్ట్



మాస్టర్ బాణావత్ ప్రతాప్ నాయక్ కోరారు. బుధవారం స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలేకర్లతో మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ఖాతాదారులు,వివిధ బ్యాంకుల ఖాతదారులు ఏటిఎంను సద్వినియోగం చేసుకోవచ్చనిసూచించారు. ఇతర బ్యాంకుల ఏటిఎం ఏ విధంగా ఉపయోగపడుతుందో పోస్ట్ ఆఫీస్ ఏటిఎం కూడా అదేవిదంగా ఉపయోగపడుతుందని తెలిపారు.ఏటిఎం కార్డు ను బట్టి రోజుకు రూ.20,000 నుండి రూ.40,000 వరకు డబ్బులు తీసుకోవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.



## గాంధారిలో తెలంగాణ రైతు సంఘం మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



**గాంధారి నవంబర్ 12(ప్రజాజ్యోతి)** ఈ నెల 30న జరగబోయే తెలంగాణ రైతు సంఘం మూడవ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం గాంధారి మండల కేంద్రంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోతి రామ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, గుండా రైతులు భీమా నాయక్, పరశురాం, రవి నాయక్, మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోతి రామ్ నాయక్ మాట్లాడుతూ..రైతుల పక్షాన నిరంతరం నిలబడి వారి సమస్యలపై పోరాటం చేసే సంఘం తెలంగాణ రైతు సంఘం మాత్రమేనని అన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తోందని చెప్పారు. మూడు నల్ల చట్టాల రద్దులో ప్రధాని మోడీని వెనక్కి తగ్గించి రైతుల విజయం సాధించిన ఘన చరిత్ర ఏఐకేఎస్ రైతు సంఘందేనని గుర్తు చేశారు. భూమి హక్కులు, సాగునీరు, మరియు రైతు హక్కుల పరిరక్షణ కోసం మండల స్థాయిలో నిరంతరం పోరాటాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈనెల 30న జరిగే తెలంగాణ రైతు సంఘం మహాసభను విజయవంతం చేయడానికి ప్రతి రైతు సహకరించాలని, ఆర్థికంగా, హార్థికంగా సాకారం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు భద్రత, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**సదాశివనగర్ నవంబర్ 12 (ప్రజాజ్యోతి)** జిల్లా రవాణా అధికారి డి టి ఓ జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు సదాశివనగర్ స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో బుధవారం రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కె. రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు ఏ ఎం వి ఐ కె. మధుకర్, కె.ఉదయ్ కుమార్, మరియు కృష్ణతేజ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏ ఎం వి ఐ కె. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చూడటం పిల్లల బాధ్యత అని గుర్తుచేశారు. జాతీయ రహదారి పక్కన కళాశాల ఉన్నందున విద్యార్థులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. తోటి విద్యార్థులలో ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసలైనట్లు గమనిస్తే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్సు కోసం రోడ్డెక్కిన గ్రామస్తులు







**నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల్ రేకులపల్లి 12(ప్రజా జ్యోతి)** ధర్పల్లి మండలంలోని రేకులపల్లి కి చెందిన గ్రామస్తులు మా ఊరు కు ఆర్టీసీ బస్సులు రావట్లేదని ధర్నా నిర్వహించడం జరిగింది. డిపో మేనేజర్కు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం లేకుండా పోయింది దుబ్బాక బ్రిడ్జి బాగాలేదని బ్రిడ్జిని చాకుగా చూపి మా ఫిర్యాదులను పట్టించుకోవట్లేదని అదే బ్రిడ్జి పైనుంచి ఐదు స్కూల్ బస్సులు హెవీ లోడుతో కంకర టిప్పర్లు కూడా వెళుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజలు మాకు బస్సు ఊర్లోకి వచ్చేదాకా రోడ్డుపై నుంచి లేవమని గ్రామ ప్రజలు అంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సిరికొండ ఎస్ ఐ రామకృష్ణ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు ఎలాంటి అవాంఛ సంఘటనలు జరగకుండా వారిని సముదాయించరూ ఈ విషయం తెలుసుకున్న నిజామాబాద్ జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి వారిని ఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకుని బస్సు పంపే ఏర్పాటు చేద్దాం అని చెప్పగా రెండు బస్సుల మహిళలు నిజాంబాద్ ఆర్టీసీ కార్యాలయానికి దినేష్ కులాచారి తో కలిసి వెళ్లి డిఎం ను అడగగా రేపటినుండి ఆర్టీసీ బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తానని ఆయన మాట ఇచ్చారు ఈ కార్యక్రమంలో దినేష్ కులాచారికి, డి ఎం కు ధన్యవాదాలు తెలియజేశారు

## తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో

### – భూభారతి పనులను వేగవంతం చేయాలి



**ఇందల్వాయి, నవంబర్ 12,( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఇందల్వాయి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డిఓ రాజేందర్ బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సంస్థ గురించి తహసీల్దారును అడిగి తెలుసుకున్నారు. భూభారతి లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన ఆన్లైన్ చేయాలని అధికారులకు సూచించారు. మండల పరిధిలో భూభారతి కార్యక్రమం అమల్లో ఆలస్యం జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలకు అనుగుణంగా భూ సర్వే రికార్డుల సరిదిద్దడం, డిజిటల్ రికార్డుల నవీకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన సూచించారు. ప్రజలకు పారదర్శకమైన భూ రికార్డులు అందుబాటులో ఉండేలా అధికారులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు పనుల పురోగతిని రోజువారీగా నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వెంకటరావు, డిప్యూటీ తాహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్ కంప్యూటర్ ఆపరేటర్ సిబ్బంది పాల్గొన్నారు.

### అవకతవకలకు పాల్పడితే

## శాఖపరమైన చర్యలు తప్పవు: సిడిపిఓ పద్మజ

**ఎడపల్లి నవంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఎడపల్లి మండలంలోని అంగన్వాడి కేంద్రాల పనితీరును సమీక్షించేందుకు సిడిపిఓ పద్మజ ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. ప్రతి అంగన్వాడి కేంద్రానికి ఇద్దరు సూపర్వైజర్లను పంపి నిర్వాహకుల పనితీరుపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. తనిఖీల సందర్భంగా కేంద్రాలలోని లోటుపాట్లను గుర్తించి, వాటిపై నివేదికలను సిద్ధం చేసిన సూపర్వైజర్లు అట్టి నివేదికను సిడిపిఓ కు సమర్పించారు. అట్టి నివేదికల ఆధారంగా సంబంధిత కేంద్ర నిర్వాహకుల పనితీరులో లోటుపాట్లు సవరించేందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిడిపిఓ పద్మజ అంగన్వాడి కేంద్ర నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పిల్లల పోషకాహారం, హాజరు, శుభ్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఆయా కేంద్రాలలో కొందరు నిర్వాహకులు చేస్తున్న అవకతవకలను మానుకోవాలని లేదంటే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరచేందుకు అందరూ కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల సూపర్వైజర్లు, అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.



### బాధిత కుటుంబాలకు

## సీఎం రిలీఫ్ చెక్కులు అందజేత



**గాంధారి నవంబర్ద 12(ప్రజాజ్యోతి)** గాంధారి మండలం మతుసంగంలో బాధితులకు రూ.52 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు చెక్కులు అందజేశారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సభ్యుడు రాములు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శంకర్ రావు, యూత్ అధ్యక్షుడు సంతోష్, వజీర్, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కోదండరామచంద్ర స్వామి

## ఆలయ నిర్మాణానికి శ్యామల శేఖర్ విరాళం



**గాంధారి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని తిప్పారం తాండాలో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కోదండరామచంద్ర స్వామి ఆలయంకి గాంధారి నివాసి శ్యామల శేఖర్ రూ.11,111/- విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేందుకు గ్రామస్థులు తమ వంతు సహకారం అందించాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బిషన్ నాయక్, టీకారం నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు




**ఎడపల్లి, నవంబర్ 12 (ప్రజా జ్యోతి):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వివిధ ఆటలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పిల్లలలో సృజనాత్మకతను ప్రోత్సహించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. విజేతలకు బహుమతులను లయన్స్ క్లబ్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు, కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఫారెస్ట్ భూములను

## ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

### – అటవీ భూములను కాపాడడంలో అధికారుల ప్రత్యేక నిఘా






**ఇందల్వాయి, నవంబర్ 12,( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఇందల్వాయి ఫారెస్ట్ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల కేంద్రంలోని ఇందల్వాయి ఫారెస్ట్ రెవెన్యూ అధికారి రవి మోహన్ బట్ బుధవారం విలేఖరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఫారెస్ట్ భూములను ఆక్రమలకు అటవీ భూములు కబ్జాదారుల చేతుల్లో ఆక్రమణకు గురవుతున్నాయని ఆయన సూచించారు. అటవీ భూములు ప్రజాసంపతి వాటిని అనుమతి లేకుండా ఆక్రమించడం చట్ట విరుద్ధం అని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో కొన్ని జిల్లాల్లో అక్రమ నిర్మాణాలు, రోడ్డు, వ్యవసాయ విస్తరణ, ద్వారా ఫారెస్ట్ భూములపై కబ్జాలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఫారెస్ట్ భూముల రక్షణ కోసం ఫారెస్ట్ యాక్ట్ 1967 కింద కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన సూచించారు. ప్రకృతిని రక్షించడం మన అందరి బాధ్యత ప్రభుత్వం అనుమతి లేకుండా ఒక అంగుళం కూడా ఫారెస్ట్ భూమిని ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రాకేష్, ప్రశాంత్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పకడ్ బందీగా ఇన్విజిలేషన్ విధులు నిర్వహించాలి

### – వైస్ ఛాన్సలర్ టి యాదగిరి రావు



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 12 లిప్రజా జ్యోతి)** డిచ్పల్లి తెలంగాణ విశ్వ విద్యాలయ పరిధిలో పీజీ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ ( ఏపీ ఈ, ఐపిసిహెచ్ ) ఏడవ మరియు తొమ్మిదవ సెమిస్టర్ రెగ్యులర్ మూడవ రోజు జరిగిన పరీక్షలను తెలంగాణ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.యాదగిరిరావు ఆర్ట్స్ కళాశాల లో పర్యవేక్షించారు. ఇన్విజిలేషన్ చేస్తున్న అధ్యాపకులను పకడ్బందీగా విధులు నిర్వహించాలని అలసత్వం ప్రదర్శించరాదని హెచ్చరించారు. పరీక్ష రాసే విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి సమస్య మౌలిక సమస్యలు రాకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం కళాశాలలో బోధనా తరగతులను పరిశీలించినారు. విద్యార్థుల హాజరును పెంచాలని విభాగాధిపతులకు సూచించారు. ఉదయం జరిగిన పరీక్షకు 79 మంది విద్యార్థులకు గాను 78 మంది విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి (01) గైరాజరయ్యారని పరీక్ష నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కే సంపత్ కుమార్ తెలిపారు. ఈ పర్యవేక్షణలో పరీక్షా నియంత్రణ అధికారి ఆచార్య కే.సంపత్ కుమార్ పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు

## పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్



**రెంజల్, నవంబర్ 12( ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని బోర్గం, నీల గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకురెంజల్ మండలంలోని బోర్గం, నీలా గ్రామాలలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదోడి సొంతింటి కల కలాలాగే మిగిలిపోకుండా ఆ కలను సహకారం చేసే దిశగా ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జావిదోద్దిన్,సాయి రెడ్డి, అంజయ్య, రమేష్, బాబు, కార్తీక్, కిరణ్, సంజీవ్, గంగాధర్, యోగేష్, మోహినూద్దిన్, తదితరులు పాల్గొన్నారు..

### కోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వం జోక్యం

## చేసుకోని అక్రమ నియామకాలపై చర్యలు చేపట్టాలి

### – పిడిఎస్‌యు తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో నిరసన





**నిజామాబాద్ రూరల్: నవంబర్, 12 (ప్రజా జ్యోతి)** తెలంగాణ యూనివర్సిటీ లో 2009,2012 నియామకాలపై హై కోర్ట్ ఇచ్చిన తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వ విధానం ఏంటో తెలియజేయాలనీ పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు పి డి ఎస్ యు తే.యూ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలపటం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీ లో ప్రొఫెసర్, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నియమకాలు రోస్టర్ ప్రకారం జరగలేదని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఈ తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వ విధానం ఏంటో స్పష్టం చేయాలని పిడిఎస్ యు డిమాండ్ చేసింది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అక్రమ నియమకాలపై చర్యలు చేపట్టాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి విద్యార్థులకు విద్య బోధనకు నష్టం కలగకుండా యూనివర్సిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయ సలహా పేరు మీద విద్యార్థులు ఫీజుల రూపంలో కట్టిన లక్షలాది రూపాయలు డబ్బులను (దుబారా ఖర్చులు) వృధా చేస్తే విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తాం అన్నారు. కబ్జాకు గురవుతున్న తెలంగాణ యూనివర్సిటీ 50 ఎకరాల భూమి విషయంలో హైకోర్టులో కేసు వేసి యూనివర్సిటీ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తే.యూ పి డి ఎస్ యూ నాయకులు అక్షయ్, రవీందర్, రాకేష్,గౌతం రాజ్, దినేష్, అజయ్, పృథ్వీ, మణికాంత్ వినీల్, రుషేందర్,సురేష్, క్రిష్ణన్న, బలమణి, సాయి, గాయత్రీ, తదితదిరులు పాల్గొన్నారు.

### కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని నాబార్డ్ వారి సౌజన్యంతో

## మహిళలకు స్కూల్ యూనిఫామ్స్ కటింగ్ కుట్టుట పై శిక్షణ కార్యక్రమం








**కమ్మర్‌పల్లి నవంబర్ 12, ప్రజా జ్యోతి.** నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో డ్వాక్రా మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా నాబార్డ్ వారి సౌజన్యంతో ఎంఈడీపీ (మైక్రో ఎంటర్‌ప్రైజ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్) శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు స్కూల్ యూనిఫార్మ్‌ల తయారీ,కటింగ్ మరియు కుట్టుటలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ నుఇచ్చి సర్టిఫికెట్ లను అందజేసరు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నాబార్డ్ ప్రతినిధులు మాట్లాడుతూ,గ్రామీణ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇలాంటి శిక్షణలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. మహిళలు పొందిన నైపుణ్యాన్ని ఉపయోగించి స్వయం ఉపాధిని ఏర్పరచుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డ్వాక్రా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ, నాబార్డ్ సహకారంతో మహిళలకు నైపుణ్యాభివృద్ధి, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఇది ఒక మంచి వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. శిక్షణలో పాల్గొంటున్న మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని భవిష్యత్తులో స్వయంగా వ్యాపారాలు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కిరణ్, సీసీ లు పిర్యా నాయకు, గంగా లలిత, రవి మండల సమాఖ్య చైర్‌పర్సను రోజా, వాసవి,నాబార్డ్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ

## వ్యక్తికి 10వేల జరిమానా విధించిన కోర్టు

**నిజామాబాద్ రూరల్: నంబర్, 12 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ మోపాల్ మండలంలో ఎస్సై జెడ్ సుస్మిత ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా కులాస్పూర్ గ్రామానికి చెందిన నరేంద్ర మద్యం సేవించి బండి నడిపినట్లు ఎస్సై తెలిపారు. బుధవారం నిజామాబాద్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మిస్టేక్ ముందు హాజరు పరచగా 10వేల జరిమానా విధించారని ఎస్సై సుస్మిత తెలిపారు. నూతన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే 10 వేల జరిమానా రెండవసారి పట్టుబడితే 15 వేల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా రెండు విధించబడతాయని ఎస్సై జెడ్ సుస్మిత తెలిపారు.

# సీఐటీయు మహాసభలను జయప్రదం చేయండి

– సీఐటీయు సిద్దిపేట జిల్లా కోశాధికారి భాస్కర్




**తొగట నవంబర్ 12, (ప్రజాజ్యోతి):–** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 16 న జరిగే సీఐటీయూ సిద్దిపేట జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్ల కోశాధికారి భాస్కర్ విజ్ఞప్తి చేశారు. బుదవారం తొగుట మండల కేంద్రంలో సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు సిద్దిపేట జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ సీఐటీయూ సిద్దిపేట జిల్లా 4వ మహాసభలను ఈ నెల 16 న సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరగుతున్నాయనీ, ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన కృషిని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై భారాలు మోపుతున్నాయని, కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి అన్యాయం చేయాలని కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. పెరుగుతున్న దరులకు అనుకూలంగా అన్ని రంగాల కార్మికులకు నెలకు కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కన్వీనర్ గా ఏ వసంతను ఎన్నుకోవడం జరిగిందన్నారు. మహాసభకు సిద్దిపేట ప్రాంతంలోని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తొగుట మండల కన్వీనర్ వసంత నాయకులు మాణిక్యం, మల్లేశం, శ్యామల, హేమలత, రాజవ్వ లావణ్య, అరుణ, ప్రమీల, లచ్చవ్వ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# రణభేరి మహాసభను విజయవంతం చేయాలి



**సిద్దిపేట రూరల్, నవంబర్ 12,(ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియం మైదానంలో నవంబర్ 23న జరగనున్న మాలల రణభేరి మహాసభను ఘనవిజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో మహాసభ కరపత్రాన్ని ఆయన రాష్ట్ర అధ్యక్షుడు రాయలే బూరుగుల వెంకటేశ్వర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తర్వాత రోస్టర్ పాయింట్ల కేటాయింపులో 5% ఉన్న గ్రూప్%–%3లోని మాలలకు, కేవలం 1% ఉన్న గ్రూప్%–%1 కులాల కంటే విద్య, ఉద్యోగాల్లో తక్కువ అవకాశాలు లభిస్తున్నాయని విమర్శించారు. ఈ అన్యాయంపై రణభేరి మహాసభలో బహిరంగంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించనున్నట్లు తెలిపారు. జిల్లా సీనియర్ నాయకుడు పురుషోత్తం మాట్లాడుతూ, మండలాల వారీగా మాల సమాజాన్ని చైతన్యపరచి మహాసభకు భారీ స్థాయిలో హాజరు కావాలనే కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. అనంతరం నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ర్యాలీగా వెళ్లి పూలమాలలు అర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జంజీరపు ఎల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మల విజయ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు పాకనాటి రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు కమ్మవారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**నారాయణఖేడ్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతంలో నిత్యం ప్రజల సేవ కోసం తపిస్తున్న ఏకైక వ్యక్తి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. కష్ట సుఖాలలో చేదోడుగా వాదోడుగా ప్రజలకు అండగా ఉంటూ కొండంత భరోసానిస్తున్నారు. ఆయనంటే గిట్టని వారు ఉండరు. ఆయన దగ్గరకు ఎవరు వచ్చిన చిరునవ్వు చిందిస్తూ ప్రజల సమస్యలు వింటూ సమస్యకు దారి చూయించి పరిష్కరించే నేతగా ఈ ప్రాంతంలో మంచి పేరు సంపాదించుకున్నారు. అందుకోసమే ప్రజల గుండెల్లో చెరుగని ముద్ర వేసుకున్నారు. మాట ఇస్తే మడమ తిప్పని నేతగా పేరు సంపాదించుకున్నారు. చిన్న నుంచి పెద్ద నాయకుల వరకు పేర్లు గుర్తుంచుకొని పిలుస్తారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజలకు కష్టాల్లో గుర్తొచ్చే పేరుఎమ్మెల్యే సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రజల గుర్తొస్తారు. ప్రజలకు చిరునవ్వుతో దగ్గర తీస్తూ ప్రజల భవిష్యత్తుకు దారి చూపి మహా నేతగా ముద్ర వేసుకున్నారు. ఇప్పటికీ నారాయణఖేడ్ ప్రాంతంలో ఆయన అంటే ఇష్టపడని వారు ఉండరు. మున్ముందు నారాయణఖేడ్ ప్రాంత ప్రజలకు విస్తృతంగా సేవలు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# హైదరాబాదులో జరిగే మాలల రణభేరి సభను జయప్రదం చేయాలి

– పోరాటాలతోనే హక్కులు సాధ్యం



**నారాయణఖేడ్ నవంబర్ 12( ప్రజా జ్యోతి )** ఈనెల 23న హైదరాబాద్ లో మాలల రణభేరి సభను జయప్రదం చేయాలని సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లేశం అన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జిల్లా ఉపాధ్యక్షులు తలారి దేవరాజ్, భీమ్ ఆర్మీ అధ్యక్షుడు అనుముల తుకారాం, భీం సేన, మొగులయ్య, ప్రసాద్, నారాయణ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణ పేరుతో మాలలకు అన్యాయం జరిగిందని, అందుకోసం హైదరాబాదులో పెద్ద ఎత్తున బహిరంగ సభ జరుగుతుందని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. విద్యార్థులకు రిజర్వేషన్లతో పాటు, సంక్షేమ పథకాలలో అన్యాయం జరుగుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వర్గీకరణ పేరుతో మాలలకు అన్యాయం చేశారన్నారు. కుటుంబాలలో విద్య, ఉద్యోగాలలో అవకాశాలు కల్పించినందుకై సరియైన ఎంపరికల్ డేటా తీసుకొని వెనుకబాటు గురైన వారిని న్యాయం చేయాలని సుప్రీంకోర్టులో సూచిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సూచనలను పాటించకుండా ప్రస్తుతం జనాభా లెక్కలు సరైన ఎంపరికల్ డేటా తీసుకోకుండా జస్టిస్ షమీం అక్తర్ అడవిడిగా ఇచ్చిన నివేదిక ప్రకారం కులాల వారిగా ఎస్సీలకు మూడు గ్రూపులుగా విభజించి మాలలకు అన్యాయం చేశారన్నారు. మాలలకు న్యాయం జరిగే వరకూ నిరంత పోరాటం జరుగుతుందని ఆయన పిలుపునిచ్చారు. అందుకోసం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మాలలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు.

# సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలి: పశువైద్య అధికారి గీతా

**కల్హే ర్. 12. నవంబర్ట ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని పశు వైద్యశాలలో పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి ప్రత్యేక శిబిరాన్ని ప్రతి గ్రామాల్లో. మండల కేంద్రాలలో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పశువులు ఉన్న ప్రతి ఒక్కరి ప్రత్యేక విధిగా గాలికుంటు వ్యాధి టీకాలు తమ పశువులకు వేయించుకోవాలని పశు వైద్యాధికారి తెలిపారు.అలాగే చూడి. టఎద ఊకట్టడానికి ఆవు గేదెలను. సకాలంలో ఎదకు వచ్చిన 24 గంటల్లో వ్యవధిలో పశువైద్యాలకు సంప్రదించి ప్రత్యేకమైన పద్ధతిలో చూడు వేయడానికి ఆస్కారం ఉంటుందని.పశువైద్యాధికారి తెలిపారు. కల్హే ర్ మండల కేంద్రంలో పశువైద్య సహాయ అధికారి నారాయణ ఆధ్వర్యంలో పలు గేదెలకు.ఆవులకు ప్రత్యేక చికిత్సలు అందించడం జరిగింది . రైతులు ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. దాదాపు మండలంలోని అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. మీ ఖాన్ పెట్. దేవునిపల్లి గ్రామాల్లో ఈ రెండు మూడు రోజుల్లో టీకాలు వేయడం పూర్తవుతుందని తెలిపారు. గొర్రెలు మేకలు. కలిగిన వారు ప్రతి ఒక్కరు సమీప గోపాలమిత్రాను గాని సంచార పశు వైద్యశాల అధికారులతో గాని స్థానిక అధికారులతో ప్రత్యేక సంబంధాలు కలిగి తమ పశువులకు అన్ని రకముల చికిత్సలు పొందాలని పశు వైద్య అధికారి తెలపడం జరిగింది.



# అభివృద్ధికి నిధులు ఇవ్వండి

– దుబ్బాక అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి – దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**దుబ్బాక, నవంబర్ 12(ప్రజా జ్యోతి):** దుబ్బాక నియోజకవర్గంతో పాటు దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి సహకరించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధికారులను కోరారు. బుధవారం నాడు దుబ్బాక నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం కోసం రోడ్లు భవనాలు శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధికి నిదుల మంజూరు కోసం మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీదేవిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక మున్సిపాలిటీతో పాటు దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని తెలిపారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో దుబ్బాక మున్సిపల్ అభివృద్ధి కోసం పది కోట్లు మంజూరు కాగా వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రద్దు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇటీవల పంట నమోదు చేసుకున్న రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో పంట అమ్మకాలు చేసుకోలేక రైతులు నష్టపోతున్నారని అధికారులకు తెలపడం జరిగిందన్నారు. ఈ మేరకు దుబ్బాక నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం కోసం 175 కోట్లు మంజూరు చేయాలని రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ను, దుబ్బాక మున్సిపల్ అభివృద్ధి కోసం మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీదేవిని కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందని, ఇందుకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కుంటు పడిందని, గత బి ఆర్ ఎస్ హయంలో ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. జూబ్లీహిల్స్ తో పాటు రాబోయే ఎన్నికల్లోను ప్రతి స్థానంలో బిఆర్ఎస్ అధికారంలోకి రానుందన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

– విద్యార్థులు బాగా చదువుకొవాలి

– హెచ్ ఆర్ సి దుబ్బాక మండల అధ్యక్షుడు శివశంకర్





**దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 12( ప్రజా జ్యోతి):–** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలకు అందిస్తున్న భోజనాన్ని మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని జాతీయ మానవ హక్కుల సంస్థ దుబ్బాక మండల అధ్యక్షులు పున్న శివశంకర్ అన్నారు. బుధవారం రోజున దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల , యుపిఎస్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం ప్రతి విద్యార్థికి భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు ప్రాథమిక హక్కుల గురించి తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలలకు, తల్లితండ్రులకు పేరు తేవాలని అన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా మానవ హక్కుల సంఘానికి తెలిపాలని సూచించారు. మానవ హక్కుల సంస్థ విద్యార్థులకు నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత నియంత్రణనే పోలీసుల కార్టూన్ చర్చ్

– తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్

– సరైన పత్రాలు లేని 67 వాహనాలు సీజ్





**మనోహరాబాద్, నవంబర్ 12 ( ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం తెల్లవారు జామున డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆద్వర్యంలో కాటన్ సర్చ్ నిర్వహించారు.ఇందులో భాగంగా సరైన పత్రాలు లేని 67 వాహనాలు సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కావలసిన అన్ని పేపర్స్ లు ఉండాలని సూచించారు. బయట రాష్ట్రాల వాళ్ళకి రెంట్ ఇచే ఇంటి యజమానుకు తప్పకుండా సీసీ కెమెరాలు వారి ఆధార్ కార్డు లు ఉంచుకోవాలని అన్నారు.సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రంగకృష్ణ, జాన్ రెడ్డి, వెంకట రాజా గౌడ్,ఎస్ఐ సుభాష్ గౌడ్,10 మంది ఎస్ఐ లు 90 మంది కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

# సీఐటీయూ రాష్ట్ర మహాసభల జయప్రదాయానికి విరాళాల సేకరణ

– కార్మిక ఉద్యమాలను బలపరచడానికి విరివిగా విరాళాలు ఇవ్వండి






**జహీరాబాద్, నవంబర్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )** నిత్యం కార్మికులు, ప్రజల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం నిలబడుతున్న సిఐటియు రాష్ట్ర ఐదో మహాసభలు మెదక్ పట్టణంలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరుగుతున్నా యని ఈ మహాసభలు జయప్రధానికి సిఐటియు జహీరాబాద్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ నిత్యం కార్మికులు ఉద్యోగుల సమస్యలపై ప్రజానీకం సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు మహాసభల్లో గత కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్తు ప్రణాళికలను నిర్మించడం కోసం డిసెంబర్ 7 నుంచి 9 వరకు మెదక్ పట్టణంలో రాష్ట్ర ఐదో మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభల సందర్భంగా సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న విరాళాల సేకరణకు ప్రజలు కార్మికులు అధిక సంఖ్యలో విరాళాలు ఇచ్చి మహాసభలను జయప్రదం చేయాలని, భవిష్యత్తు కార్మిక ఉద్యమాలను బలోపేతానికి ఉపయోగపడాలని, విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేష్ బాలరాజ్ నారాయణ కిరణ్ శ్రీకాంత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# సౌదీ అరేబియాలో మృతి 18 రోజుల తర్వాత స్వదేశానికి మృతదేహం

కిష్టంపేట గ్రామంలో కన్నీటి వాతావరణం



**కొమురవెల్లి, నవంబర్ 12 (ప్రజా జ్యోతి):–** మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన వ్యక్తి సౌదీ అరేబియా దేశంలో 18 రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందాడు. మృతదేహాన్ని స్వదేశానికి రప్పించాలంటూ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధులను ప్రాధేయపడ్డా ఎటువంటి సాయం అందలేదు. నిరుపేద కుటుంబానికి చెందిన వారు చివరికి తమ సొంత ఖర్చులతో సౌదీ అరేబియా దేశం నుండి మృతదేహాన్ని తెప్పించుకోవాల్సి వచ్చింది. బుధవారం సాయంత్రం మృతదేహం స్వగ్రామానికి చేరుకోవడంతో గ్రామం మొత్తం శోకసంద్రంగా మారింది. కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. స్థానికులు ప్రభుత్వం తక్షణమే విదేశాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై దృష్టి సారించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా కాలభైరవ జయంతి



**రేగోడు ప్రజా జ్యోతి (నవంబర్ 12):** మండల కేంద్రంలోని బ్రహ్మంగారిమఠం ఆవరణలో కాలభైరవ స్వామి జయంతి పురస్కరించుకొని కాలభైరవ స్వామి విగ్రహానికి పంచామృతలతో అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో కాలభైరవ స్వామికి జ్వాలా తోరణం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలభైరవ స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పూజారి శివ కుమార్, బ్రహ్మంగారి కమిటీ సభ్యులు పూర్ణచందర్, శివాజీ పాటిల్, గొల్ల వీరేశం, వడ్డేపల్లి శివ కుమార్, ఆవుసలి చేన్నప్ప, వడ్ల సత్యం, ముప్పారం ఆంజనేయులు, ఆవుసలి రమేష్, శంకరంపేట విజయ్, వనపర్తి శ్రీనివాస్, దత్తు, బ్రహ్మంగారి శిష్య బృందం గడిల నర్సింలు, కురుమ మల్లయ్య, జేజమ్మల రామా గౌడ్, బోయిని లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం విక్రయించిన రైతుకు సకాలంలో డబ్బులు అందేలా చర్యలు

– ధాన్యం దిగుమతి చేయడంలో మిల్లర్లు వేగం పెంచాలి

– తహసిల్దార్లు తరచూ రైస్ మిల్లును తనిఖీ చేయాలి

– మండలంలో సత్య సాయి రైస్ మిల్, వరిగుంతం ప్యాక్స్ కొనుగోలు కేంద్ర పరిశీలన

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం ( ప్రజాజ్యోతి) నవంబర్ 12 :** వడ్లు అమ్మిన రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కొల్చారం మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా సత్యసాయి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని ఎప్పుడు దిగుమతి చేసుకున్నారు వంటి అంశాలను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ తనిఖీలో ధాన్యం సేకరణ, నిల్వ ప్రక్రియలపై ఆయన ఆరా తీశారు.రైస్ మిల్లులో ధాన్యం దించుకుంటున్న విధానాన్ని పరిశీలించారు.ఏ లారీ కూడా 24గంటలకు మించి వెయిటింగ్ లో ఉండకూడదని అందుకు తగ్గట్టు గా రైస్ మిల్లర్లు హమాలీలని ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం వరిగుంతం ప్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోలు నిర్వహణ తీరు సంబంధిత వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 82 వేల 481 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని 21,277మంది రైతులకు గాను 54 కోట్ల 52 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు.రైతులు అహర్నిశలు కాయ కష్టం చేసి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించడం జరుగుతుందని మిల్లర్లు సహకరించి త్వరితగతిన ధాన్యాన్ని దిగుమతి చేసుకొని వెంటనే లారీలను పంపించాలని సూచించారు.వడ్లు అమ్మిన రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చాక నిబంధనల ప్రకారం.. తేమ, తాలు చూసుకొని వెంటనే తూకం చేయాలని సూచించారు. అంతేకాకుండా రైతులు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని వివరాలు సేకరించి వాటి ఆధారంగా రైతుకు సంబంధించిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేసి త్వరగా డబ్బులు అకౌంట్ లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.హారైతులకు నాణ్యమైన ధాన్యం విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా , డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇండియా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం

– ఏఐ ఆధారిత సాఫ్ట్ వేర్ భద్రతా ఆవిష్కరణలో కొత్త మైలురాయి



**హైదరాబాద్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఏఐ ఆధారిత డెవ్ సెక్ ఆప్స్‌లో ప్రపంచంలో అగ్రగామిగా ఉన్న సోనాటైప్ హైదరాబాద్ లో తన కొత్త ఇన్నోవేషన్ హబ్ ను ఘనంగా ప్రారంభించినట్లు సోనాటైప్ సీఈవో భగవత్ స్వరూప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కొత్త కేంద్రం సోనాటైప్ వారి ప్రపంచవ్యాప్త విస్తరణలో ప్రముఖ ఘట్టంగా నిలవడంతో పాటు, ఏఐ ఇన్నోవేషన్, ఓపెన్ సోర్స్ సెక్యూరిటీ, 24/7 గ్లోబల్ ప్రొడక్ట్ డెలివరీపై అనుకూలతను మరింత బల పరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ఐఏఎస్, తెలంగాణ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూ నికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య మంత్రికి ఐటీ సలహాదారు శ్రీసాయి కృష్ణ, తెలంగాణ ప్రభుత్వంలో చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ శ్రీకాంత్ లంక, సోనాటైప్ చీఫ్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ మిషెల్ జాన్సన్, సోనాటైప్ హెడ్ ఆఫ్ ఇండియా, సీనియర్ డైరెక్టర్ ఆఫ్ టెక్నాలజీ అభిషేక్ చౌహాన్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య తుర్కయంజాల్ బ్రాంచ్‌లో ఫిట్ ఇండియా మూమెంట్

– విద్యార్థులకు రక్త,కంటి పరీక్షల నిర్వహణ – సర్వేంద్రియానం నయనం ప్రధానం శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్






**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పెద్దలు అంటుంటారని మానవుని దేహంలో అన్ని అవయవాల కెల్లా కన్ను ముఖ్యమైన భాగమని ,కంటి చూపు లేకపోతే ఆ జీవితం ఎంత దుర్భరంగా ఉంటుందో ఊహించుకుంటేనే భయం వేస్తుందని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ అన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రంలో ని శ్రీ చైతన్య పాఠశాలలో ఫిట్ ఇండియా మూమెంట్ కార్యక్రమంలో భాగంగా శ్రీ చైతన్య పాఠశాల తుర్కయంజాల్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి శమంత కమణి ఆధ్వర్యంలో శ్రీ నేత్రాలయ ఐ హాస్పిటల్స్,స్ప్రింట్ డయాగ్నొస్టిక్స్ వారిని సమన్వయం చేసుకుంటూ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ ముఖ్య ఉద్దేశంగా బుధవారం కంటి పరీక్షలు రక్త పరీక్ష నిమిత్తం స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల సిబ్బందికి విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా రక్త పరీక్షలతో పాటుగా కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం సతీష్ మాట్లాడుతూ నేటి ఉరుకు పరుగుల జీవితంలో ఆరోగ్యంపై సరైన శ్రద్ధ చూపకపోవడంతో అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. కంటి చూపు లేని అంధకార జీవితం ఊహించుకోవడం కష్టమే అన్నారు. ఒక్క అడుగు ముందుకు వేయాలన్న కంటి చూపు లేకపోతే అది అసాధ్యమన్నారు. అందుకే ప్రతి ఒక్కరు కంటి సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. నేటి విద్యార్థులు మొబైల్స్ చేత పట్టుకొని గంటలకొద్ది గేమ్స్ ఆడుకోవడం, టీవీలకు అతుక్కుపోవడం, శరీరానికి అవసరమైన పోషకాహారాన్ని తీసుకోకపోవడం వలన చిన్న వయసులోనే కంటిచూపు తగ్గి ఇబ్బందులు పడుతున్నారన్నారు. కంటికి అలసట లేకుండా వేళకు నిద్రకు ఉపకరించాలన్నారు. నిద్రలేమితో కంటిపై భారం పడి దృష్టిలోపాలు ఏర్పడుతున్నాయి అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ శమంతకమణి మాట్లాడుతూ ప్రపంచంలోని అందాలను ఆస్వాదించాలంటే కంటి చూపు ముఖ్యమన్నారు. తరచుగా తలనొప్పితో బాధపడుతున్న కంటి నుండి నీరు కారుతున్న అశ్రద్ధ చేయకుండా కంటి డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. అనంతరం ఆర్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దురదృష్టవశాత్తు మనం తీసుకుంటున్న ప్రతి ఆహారపదార్థాలు కొందరి స్వార్థం వలన కల్తీ అవుతున్నాయని, దీనివలన విద్యార్థి దశలోనే విద్యార్థులు కంటి చూపు తగ్గి దృష్టిలోపంతో బాధపడుతున్నారన్నారు. ఇందు కోసం పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకొని దృష్టిలోపాన్ని అధిగమించా లన్నారు. ఎక్కువగా వెలుతురు లేని మసక చీకటిలో చదువుకోవడం వలన కళ్ళపై భారం పడి కంటి చూపు తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ నవ్య,కోఆర్డినేటర్ జితేందర్, ఏవో శేఖర్, పెట్ అయోధ్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 12(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా అనంతగిరి నందు అనంత పద్మనాభ స్వామిని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ దర్శించుకున్నారు. బుధవారము జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్‌లతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు పూర్ణ కుంభంతో కలెక్టర్‌కి స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జ్ఞాపిక ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మంగీ లాల్, ఆర్‌డిఓ వాసు చంద్ర, డిపిఆర్ఓ చెన్నమ్మ, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఆలయ ఇఓ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఈ బీసీ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి



- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మాధవరెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 12(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో తొమ్మిదవ, పదవ తరగతి చదువుతున్న బీసీ, ఈ బీసీ విద్యార్థిని విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మాధవ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ–పాస్ వెబ్ సైట్ లో: https://telanganaepass.cgg.gov.in దరఖాస్తు చేసుకొనుటకు ఆన్–లైన్ సౌకర్యం కల్పించబడడం జరిగినదని ప్రకటనలో పేర్కొన్నారు.

## వివి నగర్ (హైదర్ నగర్) సబ్ సెంటర్ ఆశలు నెల మొత్తం పని చేసిన పారితోషకం ఇవ్వని పై అధికారులు తీవ్రంగా కండించిన సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



**బాలానగర్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** బాలానగర్ పి హెచ్ సి పరిధిలోని వివి నగర్ (హైదర్ నగర్) సబ్ సెంటర్ లో పనిచేస్తున్న ఆశలకు ఏడు మందికి కావాలనే పారితోషాకాలు వెయ్యకుండా జీరో బిల్లు వేసి ఏడు మంది ఆశాల కడుపు కొట్టిన అధికారులపై సిఐటియు బాలానగర్ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. పనికి తగ్గ పారితోషకం మంటూనే ఆశలకు పని తగ్గ వేతనం వెయ్యకుండా చేసిన పని ని కూడా చేర్చకుండా కక్ష కట్టి ఆశలకు పారితోషకం ఇవ్వకుండా చేశారు. ఇమ్యూనిటీ, ఆశ డేలకు హాజరు అయినా సర్వే లు చేసిన ఎన్సిసి లు ఒక్కటి, రొండు, మూడు చేసిన జీతం వెయ్యం అని ఆశలను వేదిస్తున్న అధికారులు దీని పై ఉన్నత అధికారులు స్పందించి పారితోషకాలు వేయకుండా అడ్డుకున్న వారిపైన చర్యలు తీసుకోవాలని ఆశాల పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుంది.

ఆశాలకు ఒకపక్క అధికారుల వేధింపులు, మరోపక్క ఈ నెల జీతం రాలేదని కుటుంబం నుంచి గొడవలు తీవ్ర మనవేదనలో ఆశాలు ఆశాలకు జాబ్ సీట్లో లేని పనులు మేము చేయమని మాట్లాడడంతో ఇలా పారితోషకాలు వేయకుండా ఆశాలను వేధిస్తున్నారని ఇలాంటి పునరావతమైతే బాలానగర్ పిహెచ్సి ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు.

## పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్ధకమేనా!




**బషీరాబాద్, నవంబర్ 12 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలం ఇందర్ చెడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గత 10 రోజులుగా ఒకే ఉపాధ్యాయుడు విధులకు హాజరవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఐతే మా పిల్లల చదువులు ఎలా ముందుకు వెళ్తాయని ప్రశ్నిస్తున్నారు. 53 మంది పిల్లలకు ఒక సార్ ఏం చెప్తారని, అత్యవసర పరిస్థితి వస్తే ఉపాధ్యాయుడు సెలవు పెడితే ఆరోజు పాఠశాల మూతపడుతుంది కాబట్టి ఇంకో ఉపాధ్యాయుని పంపాలి అని కోరుతున్నారు. అయితే గత నెలలో డిప్యూటేషన్ పై వచ్చిన ఉపాధ్యాయుని తిరిగి పంపించడం జరిగింది. బషీరాబాద్ బాయ్స్ పాఠశాల కాంప్లెక్స్ లో అదనపు ఉపాధ్యాయులు ఉన్నారు,కాబట్టి ఇందర్ చెడ్ ప్రాథమిక పాఠశాలకు ఒక ఉపాధ్యాయిని పంపించాలని మండల విద్యాధికారిని ఇందర్ చెడ్ గ్రామస్తులు కోరుతున్నారు.

## రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషాముళ్ళపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మబండ రైతు బజార్ ఎదురుగా ఉన్నా డంపింగ్ యార్డ్ వద్ద డామేజ్ అయిన రోడ్డు మరమ్మత్తు పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ డంపింగ్ యార్డ్ చిన్న వర్షానికి కూడా రోడ్డు మీద వర్షపు నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించే విధంగా రోడ్డును మరమ్మత్తులు చేసి వర్షపు నీరు నిలవకుండా సాఫీగా వెళ్లేలా పనులు చేపడుతున్నామని తెలియచేసారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి, సమస్య పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పేలుళ్లతో హై అలర్ట్... అప్రవతమైన సైబరాబాద్ సిపి

- సున్నిత ప్రాంతాలపై నిఘా ఉంచాలని అవినాష్ మొహంతి ఆదేశాలు
- బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ముందస్తు విస్తృత తనిఖీలు



**బాలానగర్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** రాజధాని ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట (రెడ్ ఫోర్ట్) సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన కారుబాంబు పేలుడు ఘటన నేపథ్యంలో కేంద్ర హోంమంత్రిత్వశాఖ అప్రమత్తమైంది. పలు రాష్ట్రాలను సైతం అప్రమత్తం చేసింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా పలు నగరాల్లో హై అలెర్ట్ ప్రకటించారు. అప్రమత్తమైన సైబరాబాద్ పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు సీపీ అవినాష్ మొహంతి ఐపీఎస్, ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ల పరిధిలో ముందస్తు తనిఖీలు ముమ్మరం చేశారు. సిపి సూచనల మేరకు రద్దీ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం, నాకా బందీ చేపట్టడంతోపాటు, సున్నిత ప్రాంతాలపై నిఘా ఉంచాలని అవినాష్ మొహంతి ఆదేశించారు. ఈ భద్రతా చర్యల్లో భాగంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రద్దీ ప్రాంతాల్లో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో బుధవారం ప్రత్యేక సోదలు నిర్వహించారు. బొంబ్ డిటెక్షన్ స్కడ్ (బాంబు డిటెక్షన్ స్క్వాడ్) ఇంటెలిజెన్స్ విభాగం అధికారుల సహాయంతో జరిపిన ఈ తనిఖీల్లో జనసంచారం అధికంగా ఉండే ప్రధాన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాలానగర్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యంగా జనసంచారం ఎక్కువ ఉండే ప్రాంతాలలో గంటల తరబడి తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఐడిపిఎల్ డిమార్ట్, విమల థియేటర్, రాజు కాలనీలోని దుర్గమాత దేవాలయం, సాయి నగర్‌లోని సాయి నాగేంద్రాలయం, శివాలయం, నర్సాపూర్ చౌరస్తా బస్టాప్ ప్రాంతాల్లో అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, వాహనాలను బాంబ్ డిటెక్షన్ స్కడ్ నిపుణులు జాగ్రత్తగా పరిశీలించారు. రాబోయే రోజుల్లో కూడా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిఘా కొనసాగుతుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఐ నర్సింహా రాజు ఈ సందర్భంగా తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే తక్షణమే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## రైలు సమయాన్ని మార్చండి

– మధ్యాహ్నంకి బదులు సాయంత్రం వేళ నడపాలి

– సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే డియం గోపాల కృష్ణన్ కలిసిన ఉద్యోగులు



**తాండూరు నవంబర్ 12 ప్రజాజ్యోతి :** కర్ణాటక రాష్ట్రం వాడి జంజక్షన్ నుంచి హైదరాబాద్ ఖాచిగూడ వరకు నడుపుతున్న ప్యాసెంజర్ రైలుబండి సమయాన్ని మార్చాలని సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే డి యం గోపాల కృష్ణన్‌ను కలిసిన పలువురు ప్రయాణికులు. ఉద్యోగులు ఆయనకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు మధ్యాహ్నం రెండు గంటల 45 నిమిషాలకు తాండూరు రైల్వే స్టేషన్ నుండి వెళ్లే వాడి ప్యాసెంజర్ రైలు సమయాన్ని మార్చాలని వినతి పత్రం అందజేశామని చెప్పారు. తాండూరు సబ్ డివిజన్లోని వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, వ్యాపారులు హైదరాబాద్ వెళ్లడం కోసం సాయంత్రం వేళ ఇబ్బందికి గురవుతున్నామని చెప్పారు. మధ్యాహ్నానికి బదులుగా సాయంత్రం వేళ నాలుగు గంటల నుండి ఐదు గంటల మధ్య ఆ రైలు బండిని నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు బాబ్య నాయక్, నర్సిములు, శంకరయ్య, రాజు, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ ఆధ్వర్యంలో లాడ్జ్ యజమానులతో సమావేశం




**సికింద్రాబాద్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) :** సికింద్రాబాద్ నార్త్‌జోన్ డీసీపీ సాధన రష్మి పెరుమాల్ ఆధ్వర్యంలో గోపాలపురం, మార్కెట్, మహాంకాళి పోలీస్ స్టేషన్ల పరిధిలోని లాడ్జ్ యజమానులు, మేనేజర్లుతో సమావేశం డీసీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సధన రష్మి పెరుమాల్ లాడ్జ్ యజమానులు నియమావళిని కచ్చితంగా పాటించాలి, గెస్ట్‌ల నుండి సరైన గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా సేకరించాలి అని లార్జ్ మేనేజర్లకు, యజమానులకు సూచించారు. నిబంధనలను పాటించని లాడ్జిలను గుర్తించి వెంటనే సీజ్ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, గోపాలపురం ఎస్‌ఎచ్‌ఓ మధుకుమార్, మహాంకాళి ఎస్ఎచ్ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## భారతదేశంలో గ్రామీణ రుణాలను బలోపేతం

ఆర్థిక చేరికను వేగవంతం చేయడానికి గ్రామీణ స్కోర్ ను ప్రారంభించిన ఎక్స్పీరియన్

experian®

**శేరిలింగంపల్లి,నవంబర్ 12 (ప్రజాజ్యోతి):** భారతదేశంలోని ప్రముఖ క్రెడిట్ బ్యూరోలలో ఒకటైన ఎక్స్పీరియన్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ ఆఫ్ ఇండియా,గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అధికారిక రుణాన్ని సులభతరం చేయడానికి రూపొందించిన కొత్త క్రెడిట్ స్కోరింగ్ మోడల్ ఎక్స్పీరియన్ గ్రామీణ్ స్కోర్'ను ప్రారంభించింది. దీని ద్వారా క్రెడిట్ సంస్థలు గ్రామీణ వినియోగదారుల తిరిగి చెల్లించే విధానం మరియు ఆర్థిక శ్రేయస్సుపై మరింత స్పష్టమైన అవగాహన పొందడానికి వీలు కల్పించడం ద్వారా,గ్రామీణ ప్రజలకు సులభమైన, బాధ్యతాయుతమైన రుణాలను అందజేయడం దీని లక్ష్యం.కొత్త స్కోరింగ్ వ్యవస్థ భారత ప్రభుత్వ ఆర్థిక చేరిక విస్తరణ దృష్టికి మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన బలహీన వర్గాలకు క్రెడిట్ ప్రాప్యతను పెంచే మార్గదర్శకాలకు అనుగుణంగా రూపొందించబడింది. ఈ చొరవ ద్వారా క్రెడిట్ సంస్థలు గ్రామీణ వినియోగదారులకు నమ్మకంగా, బాధ్యతాయు తంగా సేవలందించగలవు, తద్వారా మరిన్ని కుటుంబాలు అధికారిక రుణ వ్యవస్థలోకి ప్రవేశించేందుకు ప్రోత్సహించబడ తాయి. గ్రామీణ భారతదేశంలోని ప్రత్యేక సవాళ్లు మరియు అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, ఎక్స్పీరియన్ గ్రామీణ్ స్కోర్ అభివృద్ధి చేయబడింది. గ్రామీణ ప్రాంతాలలోని అనేక వ్యక్తులు,మహిళా పారిశ్రామికవేత్తలు మరియు స్వయం సహాయక బృందాలు బలమైన ఆర్థిక క్రమశిక్షణను ప్రదర్శించినప్పటికీ, అధికారిక రుణ వ్యవస్థలో వారి దృశ్యమానత పరిమితంగానే ఉంది. ఈ కొత్త స్కోరు చిన్న రుణాల చెల్లింపు విధానం,గ్రామీణ ప్రాంతాల్లో ఉపయోగించే విభిన్న రుణ ప్రొడక్టులు, అలాగే గ్రామీణ–పట్టణ వలస పోకడలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ గ్రామీణ జీవితంలోని ఆర్థిక వాస్తవాలను ప్రతిబింబించే డేటాపై ఆధారపడి ఉంటుంది. రుణగ్రహీత యొక్క తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని స్పష్టంగా అంచనా వేయడం ద్వారా, ఈ స్కోరు రుణదాతలకు మరింత ఖచ్చితమైన రిస్క్ అసెస్మెంట్, త్వరిత నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని అందిస్తుంది. వ్యవసాయం, చిన్న వ్యాపారాలు,విద్య, గృహనిర్మాణం, ఇతర ముఖ్యమైన అవసరాల కోసం రుణాల పరిగణనలో వ్యక్తులు, గ్రూపులను చేర్చడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మిస్టర్ మనీష్ జైన్, ఛైర్మన్, ఎక్స్పీరియన్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ ఆఫ్ ఇండియా ఇలా అన్నారు,ఎక్స్పీరియన్ గ్రామీణ్ స్కోర్, భారతదేశ సమ్మిళిత వృద్ధి దిశగా ఉన్న లక్ష్యాలతో అనుసంధానమై ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో రుణ ప్రమాదాన్ని మరింత సమర్థవంతంగా అంచనా వేయడంలో సంస్థలకు సహాయం చేయడం ద్వారా, మేము ఆర్థిక ప్రాప్యతను విస్తరించడమే కాకుండా, స్థిరమైన పారదర్శకమైన రుణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో కూడా మద్దతు అందిస్తున్నాము.

## మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డికి ఘన నివాళులు

– తల్లిదండ్రి సమాదుల వద్ద ప్రత్యేక పూజలు చేసిన సబితా ఇంద్రారెడ్డి





**తాండూరు నవంబర్ 12 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామ శివారులో గల తాండూరు మాజీ యం పి పి గొటిగా మహిపాల్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు బుధవారం రోజు తాండూర్ సిటీ కేబుల్ ఎండి గొటిగా నర్సింహా రెడ్డి (బాబు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని తల్లిదండ్రులు గొటిగా మహిపాల్ రెడ్డి, గొటిగా వెంకటమ్మ ల సమాదుల వద్ద పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, అభిమానులు మాజీ యంపిపి కీ,శే మహిపాల్ రెడ్డి సమాధి వద్దకు భారీగా తరలివచ్చారు. గ్రామస్థులతో ముచ్చటించిన మాజీ మంత్రి సబితా రెడ్డి గ్రామశివర్లుని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్దకు వెళ్లి అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తన తండ్రి మహిపాల్ రెడ్డి తాండూరు మండల పరిషత్తు ఎంపీపీగా పని చేసిన సమయంలో ఎంతోమంది పేదలకు అండగా నిలిచారని చెప్పారు. అదేవిధంగా గ్రామ ప్రజల కోసం నిరంతరం శ్రమించేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోదరి సద్గుణ రెడ్డి, గ్రామ యువ నాయకుడు గొటిగా రాజశేఖర్ రెడ్డి, వివి రెడ్డి,రాం రెడ్డి, వెంకట్ రాం రెడ్డి, ఉపాధ్యాయులు నాగప్ప,కిష్టప్ప, శశిధర్, కాంగ్రెస్ నాయకుడు జగదీష్, రేషన్ డీలర్ కరణం చెందు, ఆవుసుల నరేందర్, గ్రామ యువకులు బోయిని జగ్గు,విగ్నేష్, బాల్ రాజ్, మధు, గౌసో దీన్,పలువురు అభిమానులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడికి మూడేళ్ల బాలుడుకి తీవ్ర గాయాలు



**షాద్ నగర్, నవంబర్ 12:(ప్రజాజ్యోతి) :** ఫరూక్ నగర్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో జనార్దన్, జ్యోతి దంపతుల కుమారుడు మూడేళ్ల రిత్విక్ ఇంట్లో ఆడుకుంటూ ఇంటి నుండి బయటకు రావడంతో ఆకస్మతుగా వీధి కుక్కలు దాడి చేయడంతో బాలుడుకి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్థులు కేకలు వేయడంతో కుక్కలు పారిపోయినా, అప్పటికే బాలుడు కి ఎడమ కన్ను తీవ్రంగా గాయపడడంతో తల్లిదండ్రులు వెంటనే షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు ఫోగా పరిస్థితి తీవ్రం కావడంతో హైదరాబాద్ సరోజిని కంటి ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. ఈ దాడిలో బాలుడి ఎడమకన్ను పూర్తిగా కోల్పోయాడని డాక్టర్లు తల్లి దండ్రులకు తెలుపగా కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈసందర్భంగా గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులు ఎన్ని సార్లు చెప్పినా వీధి కుక్కల నియంత్రణలో విషయంలో విఫలమవుతున్నారని,ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ ఘటనపై స్పందించి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## నాణ్యమైన విద్యుత్ అందించేందుకే సబ్ స్టేషన్ నిర్మాణం

### - టెక్నికల్ ఏ.ఈ గంగారాం

కథలాపూర్, నవంబర్ 12(ప్రజాజ్యోతి): మండల ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చడంతో పాటు నాణ్యమైన విద్యుత్ ను నిరంతరాయం సరఫరా చేయడానికే నూతన సబ్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ టెక్నికల్ ఏ.ఈ గంగారాం తెలిపారు. బుధవారం నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులను సంబంధిత సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన సబ్ స్టేషన్ నిర్మాణంపై మండల కేంద్రంలో కొంతమంది తలెత్తిస్తున్న సమస్యపై స్పందించి మాట్లాడారు. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని రేడియేషన్ పూర్తిగా అపోహ మాత్రమే అని స్పష్టీకరించారు. విద్యుత్ సబ్‌స్టేషన్లలో ఉపయోగించే పరికరాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఐసోలేటర్లు, సర్క్యూట్ బ్రేకర్ల



వంటి పరికరాలు హై వోల్టేజ్‌లో పనిచేసినా, ఇవి ఉత్పత్తి చేసే మాగ్నెటిక్ ఫీల్డ్ స్థాయిలు చాలా తక్కువగా ఉండి అంతర్జాతీయ ప్రమాణాలకు పూర్తిగా లోబడి ఉంటాయని అన్నారు. ఇవి రేడియేషన్ ఉత్పత్తి చేసే పరికరాలు కావని, ఎలక్ట్రోమాగ్నెటిక్ ఫీల్డ్ అనే సహజ విద్యుత్ క్షేత్రం మాత్రమే ఉంటుందని శరీరానికి ఎటువంటి హానీ కలిగించదని వివరించారు. 220/132 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయిన తరువాత రుద్రంగి, కథలాపూర్, మేడిపల్లి, భీమారం, కోరుట్ల మండలాల పరిధిలోని గ్రామాలు, పట్టణాలు, వ్యవసాయ మోటార్లుకు స్థిరమైన విద్యుత్ సరఫరా లభిస్తుందని వివరించారు. ప్రస్తుతం ఉన్న సబ్‌స్టేషన్లపై అధిక లోడ్ ఉండటంతో వోల్టేజ్ ఫ్లక్చుయేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని నూతన సబ్‌స్టేషన్ ప్రారంభమైతే ఆ సమస్య పూర్తిగా తీరిపోతుందన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్కో అధికారులు డివిజనల్ ఇంజినీర్ మధుసూదన్, అసిస్టెంట్ ఇంజినీర్ కథలాపూర్ దివాకర్, అసిస్టెంట్ ఇంజినీర్ అంబరిపేట్ భూమేశ్వర్, కరీంనగర్ ఏఈ రాజ్ భరత్, సబ్ ఇంజినీర్ నవీన్, సబ్‌స్టేషన్ కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్

### మాదం వినోద్ కుమార్

మేడిపల్లి నవంబర్ 12 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రామును మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్




ప్రారంభించడం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారుల వద్ద మోసపోకుండా ప్రభుత్వం ప్రారంభించిన సెంటర్లలోనే ధాన్యం అమ్మకాలు చేపట్టాలని ప్రభుత్వం ప్రతి వడ్ల మరియు మొక్కజొన్న అన్నిటినీ కొనుగోలు చేస్తుందని .. గౌరవ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలుస్తుందని ఈసందర్భంగా పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఎ పి యం శంకర్,ఆర్ ఐ ప్రవీణ్, మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు మార్గం నరసారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి లాజర్, యూత్ సభ్యులు మార్గం నవీన్, మధుకర్ రాజేందర్, ప్రవీణ్ రాజు, భీమేష్ మకిలి దాసు,ఐకెపి సిబ్బంది మరియు గ్రామ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ఎంపీ అరవింద్ వ్యాఖ్యలు దిగజారుడు ధోరణికి నిదర్శనం

### - జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, నవంబర్ 12 ప్రజాజ్యోతి దేశ రక్షణ కోసం భారత వాయుసేనలో సైనికుడిగా సేవలందించి, ప్రస్తుతం రాష్ట్ర పౌర సరఫరాలు మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ప్రజలకు సేవ చేస్తున్న కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గురించి అసత్య ఆరోపణలు చేయడం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ దిగజారుడు రాజకీయాలకు దారితీస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా



విమర్శించారు.ఈరోజు కోరుట్లలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు సంపన్న కుటుంబంలో జన్మించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి దేశ సేవ కోసం సైన్యంలో చేరి దేశ రక్షణలో భాగస్వామ్యుడయ్యాడు. అటువంటి వ్యక్తిని అవినీతిపరుడని విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్టే అని అన్నారు.అదే సమయంలో ధర్మపురి అరవింద్ నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు ఏ అభివృద్ధి పనులు చేయలేదని, కేంద్రంలో అధికార పార్టీ ఎంపీగా ఉన్నప్పటికీ తన నియోజకవర్గానికి నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యాడని విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేంద్రాన్ని ఒత్తిడి చేస్తూ అభివృద్ధి నిధులను తెచ్చుకుంటున్నారు. కానీ అరవింద్ మాత్రం రెచ్చగొట్టే పత్రికా ప్రకటనలతో కాలం గడుపుతున్నాడు.ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి నిజాయితీపరుడైన మంత్రిని విమర్శించడం మేము సహించబోము అని జువ్వాడి కృష్ణారావు స్పష్టం చేశారు.

# శభాష్ ఎస్ఐ చిరంజీవి..! అంటున్న ప్రజలు

- గంజాయిపై ఉక్కు పాదం మోపుతున్న కోరుట్ల ఎస్సై
- గంజాయి నిర్మూలనలో తనదైన శైలిలో ప్రత్యేక చర్యలు
- నేరాల నియంత్రణలో భాగంగా 150 సీసీ కెమెరాల ఏర్పాటు
- పోలీస్ స్టేషన్ రూపరేఖలు మార్చిన ఎస్సై చిరంజీవి

కోరుట్ల నవంబర్ 12 ప్రజాజ్యోతి సమాజంలో మత్తు పదార్థాల ప్రభావం పెరుగుతున్న వేళ, ఆ చెడు అలవాట్లను నిర్మూలించేందుకు నిజమైన వీరుడిలా పోరాటం చేస్తున్న పోలీస్ అధికారి ఒకరు — ఆయనే కోరుట్ల ఎస్సై చిరంజీవి. గంజాయి నిర్మూలనలో తనదైన శైలిలో ప్రత్యేక చర్యలు చేపడుతూ కోరుట్ల ఎస్సై చిరంజీవి గంజాయిపై ఉక్కు పాదం మోపుతూ, అనేక ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలు, అధికారుల ప్రశంసలు అందుకుంటున్నారు.

కఠిన చర్యలతో పాటు ప్రత్యేక దృష్టి

గంజాయి సాగు, విక్రయం, వినియోగంపై ఎస్సై చిరంజీవి కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, గంజాయి వాడకంతో జీవితం నాశనం అవుతున్న యువతకు చైతన్యం కలిగిస్తున్నారు. గ్రామాలకూ, పాఠశాలలకూ వెళ్లి "గంజాయి క్షణిక సుఖం జీవితాంతం శాపం" అనే నినాదంతో ప్రసంగాలు చేసి, విద్యార్థుల్లో మార్పు తీసుకొస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో విజయం

చిరంజీవి ఎస్సై ప్రజలను గంజాయి నిర్మూలన యాత్రలో భాగస్వాములుగా మార్చారు. "పోలీసుల కంటే ప్రజలే పెద్ద బలం" అని నమ్మి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘాలతో కలిసి గ్రామాలలో గంజాయి పై నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రజల మనసులు గెలుచుకున్న పోలీస్ అధికారి తన సాదాసీదా జీవనశైలి, ప్రజలతో సన్నిహిత వ్యవహారం, మరియు ఆరోగ్యకరమైన సమాజం కోసం సమస్యలను కూడా సానుకూల పద్ధతిలో ఎదుర్కొనే ధైర్యంతో చిరంజీవి ఎస్సై అనేక మందికి ఆదర్శంగా




నిలుస్తున్నారు.గంజాయి నిర్మూలన కేవలం పోలీస్ బాధ్యత కాదు, ఇది ప్రతి కుటుంబం బాధ్యత. మన పిల్లలను కాపాడుకోవాలంటే గంజాయికి నో చెప్పడం మొదలుపెట్టాలి."తన కర్తవ్యాన్ని సమాజ సేవగా భావించి, నిజాయితీతో పనిచేస్తున్న చిరంజీవి ఎస్సైకి ప్రజల నుంచి "శభాష్ చిరంజీవి!" అనే కీర్తి రావడం అతని నిజమైన బహుమతి.

పోలీస్ స్టేషన్ రూపరేఖలు మార్చిన ఎస్సై చిరంజీవి

కోరుట్ల పట్టణ పోలీస్ స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ప్రజలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పిస్తూ, ఆధునిక సదుపాయాలతో పోలీసింగ్‌ను ప్రజలకు చేరువ చేసే దిశగా కోరుట్ల ఎస్సై చిరంజీవి విస్తృత చర్యలు చేపట్టారు. స్టేషన్ గోడలపై రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన ఫ్లెక్సీలు, అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేసి, ప్రజల్లో రవాణా నియమాలు పాటించాలన్న చైతన్యాన్ని కల్పిస్తున్నారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, చిన్నారులు, యువతలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుతున్నారు.

నేరాల నియంత్రణలో భాగంగా 150 సీసీ కెమెరాల ఏర్పాటు

నేరాల నియంత్రణ, పట్టణ భద్రతను పటిష్ఠం చేయడం లక్ష్యంగా కోరుట్ల పట్టణంలో దాదాపు 150 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ నూతన సీసీ కెమెరా వ్యవస్థను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా త్వరలో ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమాచారం.పట్టణంలో ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, విద్యాసంస్థలు, బస్టాండ్ పరిసరాల్లో ఈ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటితో నేరాల నియంత్రణ మాత్రమే కాకుండా, రోడ్డు ప్రమాదాలపై పర్యవేక్షణ మరింత సులభం కానుంది.

గంజాయి నిర్మూలనలో తనదైన ముద్ర వేసిన కోరుట్ల ఎస్ఐ చిరంజీవి

జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ చిరంజీవి గంజాయి నిర్మూలనలో ఆదర్శంగా నిలుస్తున్నారు. యువతలో గంజాయి వ్యసనాన్ని అరికట్టే దిశగా ఆయన చేపట్టిన వినూత్న చర్యలు



ప్రశంసనీయం.గంజాయికి బానిసలైన యువకుల వివరాలను పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేకంగా నమోదు చేసి, వారిని ప్రతివారం ఒకసారి స్టేషన్‌కి వచ్చి సంతకం చేయాలని నిర్బంధం చేశారు. దీని వలన ఆ యువకులు మళ్లీ మత్తు పదార్థాల దారిలోకి వెళ్లకుండా పోలీసు పర్యవేక్షణలో ఉంటున్నారు. అదేవిధంగా, ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామాల్లో, కాలేజీలలో గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. "మత్తు బానిసత్వం జీవితాలను నాశనం చేస్తుంది, కుటుంబాలను చీలుస్తుంది" అనే సందేశంతో యువతకు చైతన్యం కలిగిస్తున్నారు. గంజాయి అక్రమ రవాణాపై కూడా ఆయన కఠిన చర్యలు తీసుకున్నారు. గత మూడు నెలల్లో 8 కేసులు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు పంపించారు. ఈ కఠిన చర్యల ఫలితంగా కోరుట్ల పరిధిలో గంజాయి దందా దాదాపుగా అంతరించిపోతున్నట్లు సమాచారం.

# పేదల బియ్యం పక్కదారి

### వ్యాపారులకు కొందరు డీలర్ల మద్దతు?

### రేషన్ డీలర్ల పై కొరవడిన అధికారుల పర్యవేక్షణ

ఎలిగేడు నవంబర్ 12 (ప్రజా జ్యోతి): పేదలకు చేయాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. పేదలకు దక్కవలసిన రేషన్ బియ్యం లాభసటి వ్యాపారంగా మారుతుంది. కొందరు వ్యాపారులు లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు ఎక్కువ అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఏళ్ల తరబడి పెద్ద మొత్తంలో దంత సాగుతున్న. అధికారులు నామ మాత్రపు దాడులతోనే సరిపెడుతున్నారు. దీంతో చౌక బియ్యం మాఫియా మరింత రెచ్చిపోతుందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గ్రామంలో పట్టపగలే కిలో బియ్యం రూ 10 నుంచి 15 వరకు చేసి.... రేషన్ బియ్యం దందాల్లో మండలంలోని పలు గ్రామాలలో కొందరు కీలక పాత్ర పోషిస్తున్నారు కొందరు దళారులను ఏర్పాటుచేసి లబ్ధిదారుల నుంచి బియ్యం సేకరిస్తున్నారు కిలోకు రూ 10 నుంచి రూ 15 కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన మొత్తాన్ని ఇతర ప్రాంతాలకు తరలించి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ఈ బ్లాక్ మార్కెట్ వ్యాపారులకు ప్రధానంగా కొందరు రేషన్ డీలర్ల మద్దతు ఉండడంతోనే రేషన్ బియ్యం పెద్ద మొత్తంలో పక్క దారి పడుతుందన్న ప్రచారం జరుగుతుంది. చాలా



ప్రాంతాల్లో దళారులు రేషన్ దుకాణాల వద్ద తిష్ట వేచి బియ్యం కొంటున్నారు. కొన్ని రేషన్ దుకాణంలో లబ్ధిదారుల వేలిముద్ర వేయగానే దళారులే తమ వద్ద ఉన్న ఖాళీ సంచుల్లో బియ్యం సేకరించినట్లు విశ్వసనీయసమాచారం. ఇదంతా బహిరంగనే జరుగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ అందిస్తున్న రేషన్ బియ్యాన్ని యుదేచ్చగా. కొనుగోలు చేస్తున్న అక్రమార్కులను ఆ బియ్యాన్ని ద్విచక్ర వాహనాలు, ఆటోలో తరలిస్తూ గ్రామ శివారులో రహస్య ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నారు. పెద్ద మొత్తంలో బియ్యం సేకరణ పూర్తయినంక రాత్రి సమయాల్లో జిల్లాలకు తరలిస్తున్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి) ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.



బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలంలోని చిన్న బొంకూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కే. శ్రీనాథ్, చిన్నపిల్లల సింగిల్ విండో సీఈవో రమేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో ప్రభుత్వ షాప్ సెట్టర్లు దుర్వినియోగం అర్హులు చేతుల్లో లేని షాప్ రూములు

సుల్తానాబాద్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్‌లోని ఐబీ కాంప్లెక్స్, ప్రభుత్వ ఆసుపత్రి అలాగే కాలేజీ కాంప్లెక్స్ లలో ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన వ్యాపార సెటర్లు (షాప్ రూములు) ప్రస్తుతం అసలు అర్హుల చేతుల్లో లేవన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రభుత్వం కొన్ని సంవత్సరాల క్రితం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ షాపులను కేటాయించినప్పటికీ, ఇప్పుడు ఆ దుకాణాలు నిజమైన లబ్ధిదారుల చేతిలో లేవు.

సమాచారం ప్రకారం, కొంతమంది లబ్ధిదారులు తమకు కేటాయించిన రూములను ఇతరులకు కిరాయికి ఇచ్చి, భారీ కిరాయిలతోపాటు అడ్వాన్సులు వసూలు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. షాపు కొనరాదు అమ్మ రాదని నిబంధనలు ఉన్నప్పటికీ మరికొందరైతే ఏకంగా షాప్ ను చీకటి ఒప్పందంలో అమ్ముకున్నట్లు ఆరోపిస్తున్నారు ఈ కారణంగా ప్రభుత్వం ఇచ్చిన ఉపాధి అవకాశాలు మరి కొందరి లాభ సాధన మార్గాలుగా మారాయని ఆందోళన వ్యక్తమవుతోంది. సంబంధిత అధికారులను దీనిపై దృష్టి సారించి, అనధికారంగా రూమ్‌లు కిరాయికి ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### మండల సిఐటియు కన్వీనర్ తాండ్ర అంజయ్య .

సుల్తానాబాద్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి) సిఐటియు పెద్దపల్లి జిల్లా సభలను జయప్రదం చేయాలి కరపత్రాన్ని స్థానిక రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ వద్ద బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు నవంబర్ 16న పెద్దపల్లి ఎంబి గార్డెన్స్ లో జరుగుతున్నాయని, ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర



ఉపాధ్యక్షులు ఎస్, వీరయ్య, భూపాల్, తుమ్మల రాజారెడ్డి పాల్గొంటారని, ఈ మహాసభల్లో జిల్లాలోని వివిధ రంగాల కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, ఈ మహాసభల్లో జిల్లాలోని అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం ప్రధాన కార్యదర్శి నౌవుండ్ల బ్రహ్మచారి, పూసాల సంపత్, శంకర్, వేగోళం అనిల్ గౌడ్, ఉస్తే ప్రశాంత్, స్వామి, శీను, కనకయ్య, అంజయ్య, కొల్లూరి రాజు, సతీష్, కుమార్, రఘుపతి రెడ్డి, సదానందం, రవి, మహేష్, వేణు, రాజేశం, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

### - ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ

కొడిమ్యాల,నవంబర్ 12,(ప్రజాజ్యోతి): ఇంటర్మీడియట్ విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి నారాయణ సూచించారు.బోర్డు కార్యదర్శి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్



కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ముందుగా కళాశాలలో జరుగుతున్న పలు మరమ్మత్తు పనులను,పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలబస్ సకాలంలో పూర్తి చేయాలని,చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని,విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలాగా వారిని వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు.బోర్డు నియమ నిబంధనలకు లోబడి ప్రతి ఒకరు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణు,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ గృహ పనులు పూర్తిచేయాలని వినతికి కలెక్టర్ స్పందన

ముస్తాబాద్: నవంబర్ 12( ప్రజా జ్యోతి ) గూడెం గ్రామంలో గత ప్రభుత్వంలో 48 డబుల్ బెడ్రూంలో నిర్మించారు గత సర్పంచ్ సరిత శ్రీనివాసరావు మరియు పాలకవర్గం సభ్యులు వారి పదవి కాలంలో జరిగినవి కానీ మిగతా పనుల గురించి జిల్లా కలెక్టర్ బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాసరావు మరియు మహిళా అధ్యక్షురాలు కుర్ర సావిత్రి కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు గూడెం డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల కోరిక మేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే



జిల్లా ఆర్ అండ్ బి అధికారులను గూడెం గ్రామానికి పంపించారు బుధవారం గూడెం గ్రామం తరపున జిల్లా కలెక్టర్ కి మరియు అధికారులక సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయిన పత్రికా మిత్రులకు మరియు కృతజ్ఞతలు తెలిపారు.

## వచన కవిత పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థి రాహుల్

ధర్మారం,నవంబర్ 12(ప్రజా జ్యోతి న్యూస్): తెలంగాణ సారస్వత పరిషత్తు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల సాంస్కృతికోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వచన కవితా పోటీల్లో నర్సింహులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న అలిశెట్టి రాహుల్ కు తృతీయ బహుమతి లభించింది.ఉభయ తెలుగు రాష్ట్ర విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీలో సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొనగా రాహుల్ రాసిన "పెన్ను"అనే కవితకు ఈ బహుమతి పొందాడు.నవంబర్ 23న తెలంగాణ రాష్ట్ర సారస్వత పరిషత్తు భవనంలో జరిగే సమావేశంలో రాహుల్ ను



1000 రూపాయల నగదు, జ్ఞాపిక,ప్రశంస పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయక్,ఉపాధ్యాయులు నరేందర్,ఆంజనేయులు, పుష్పలత,శ్రీనివాస చక్రవర్తి, కందుకూరి భాస్కర్,రామచంద్రారెడ్డి, సతీష్ కుమార్ లు అభినందించారు.

# రూ. 2లక్షల 27,250 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత....

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్డు కు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు మంజూరైన చెక్కులను స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బుధవారం అందజేశారు. ఐదు చెక్కులకు గాను బియ్యాల లింగరాజు రూ. 60వేలు, పసుపులేటి నాగమణి



రూ.60వేలు, మహమ్మద్ మహబూబ్ రూ. 30వేలు, తోటా నరసింహారావు రూ. 55వేలు, సూత్రపు సుజాతకు రూ. 22వేల2వేల500 వందల అనారోగ్య ఖర్చుల నిమిత్తం మంజూరయ్యాయి. ఈ చెక్కులను సదరు లబ్ధిదారులు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసుతో లభించాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, మున్సిపాలిటీ నాయకులు దండి రంగారావు వెన్నం భాస్కర్, వెంపటి రాము, లగిశెట్టి రమేష్, రాజబెల్లి, పాల్వాయి యోబు కుమార్, యూసఫ్ (హన్నే), యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, టేకుమట్ల ప్రభాకర్, చింతల ఉదయ్, వెన్నం రిషి, సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ రెబ్బగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ఏర్పాటు అర్హత పరిశీలన

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**దేశవ్యాప్తంగా పిపిపి మోడ్ లో 100 సైనిక్ స్కూల్స్ ఏర్పాటు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఖమ్మం జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు అర్హత పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సైనిక్ స్కూల్ అర్హత పరిశీలనలో భాగంగా వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు.ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) మోడ్ లో 100 సైనిక్ స్కూల్ లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఖమ్మం నగరం వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాల సైనిక్ స్కూల్ క్రింద దరఖాస్తు చేసుకోగా, నేడు క్షేత్ర స్థాయిలో పాఠశాలను పరిశీలించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హత పరిశీలించి కమిటీ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, కోరుకొండ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ఎస్ఎస్ శాస్త్రి, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్.రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉత్తమ జీవితం

**డా. జె. అబ్రహాం**

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 12, ప్రజా జ్యోతి
పాల్వంచలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉత్తమ జీవితానికి విద్య" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కెరీర్ గైడెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ టి అరుణకుమారి ,కో ఆర్డినేటర్ కోటగిరి రాంబాబు లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, ముందుగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ మాట్లాడుతూ విద్య వ్యక్తిత్వ వికాసానికి, విజయానికి మార్గదర్శకమని అన్నారు. అనంతరం






ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న డా. జె. అబ్రహం మాట్లాడుతూ .. విద్య కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాకుండా, జీవితాన్ని సార్ధకం చేసుకోవడానికి, మనిషిగా ఎదగడానికి అవసరమని అన్నారు,.విద్య మనలోని ఆత్మవిశ్వాసాన్ని పెంచి, మంచి ఆలోచనలను, సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందని , ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని క్రమశిక్షణ, కృషి, నిబద్ధతతో ముందుకు సాగితే జీవితం విజయ వంతమవుతుందని సూచించారు. అదేవిధంగా విద్య మనిషి ప్రవర్తనను మార్చి, సమాజంలో మార్పు తీసుకురాగల శక్తిగా ఉందని ఉదాహరణలతో వివరిస్తూ విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని, విద్యను జీవన మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి, డాక్టర్ వేముల కామేశ్వర రావు, డాక్టర్ శెట్టి స్వరూప రాణి ,ఎన్ శ్రీదేవి , నియాజ్ పర్వీన్ ,పొట్ల పువ్వు శ్రీనివాసరావు, పారెల్లి శ్రీనివాస్ ,లీలా సౌమ్య, దీపిక ,విమల హారిక, వకుల కరిమా, తేజస్విని, ధర్మారావు రమేష్, పవన్ , శ్రీను తేజ, రమేష్ ,రాజ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త విద్యుత్ స్తంభాల పనులకు శంకుస్థాపన త్వరగా పూర్తి చేయాలి

**కార్పొరేటర్ కన్నం వైష్ణవి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో యువ నాయకులు యుగేందర్ ప్రోత్సాహంతో 46 డివిజన్ కి సంబంధించి గత దశాబ్దాల కాలంగా పేద ప్రజలు నివసిస్తున్న ఇళ్ళ మధ్య ఉన్న విద్యుత్ స్తంభాలను అదేవిధంగా ఇళ్ళ మీదుగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించమని,రోడ్ల మధ్య రాకపోకలకు అడ్డుగా ఉన్న ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు జరపాలని కోరిక మేరకు కార్పొరేటర్ కన్నం వైష్ణవి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి రూ 8,62,897ఎనిమిది లక్షల అరవై రెండు వేల రూపాయల ఎనిమిది వందల తొంబై ఏడు రూపాయలు మున్సిపల్ నిధుల నుంచి విద్యుత్ శాఖకు కొద్దిరోజుల క్రితం చెల్లించడం జరిగినది. అట్టి పనులు ఈరోజు డివిజన్ పరిధిలో జూబ్లీ పురలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు సౌకర్యం కోసం విద్యుత్ శాఖ వారితో మాట్లాడి అంచనాలు సిద్ధం చేపించి మంత్రివర్యులు తుమ్మల సహకారంతో నిధులు మంజూరు చేయించుకోవడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఇందుకు సహకరించాలని కోరారు. అతి త్వరలో పనులు పూర్తి అవుతాయని తెలిపారు. ఇంకా మిగిలిన కొన్ని పనులకు సంబంధించి అతి త్వరలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ



సందర్భంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ శ్రమిస్తున్న విద్యుత్ అధికారులను సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎన్పీడీసీఎల్ డి ఇ నంబూరి రామారావు, ఏ డి ఈ నాగార్జున, ఏ ఈ ఈ క్రాంతి సింహా,సబ్ ఇంజనీర్ నాగరాజు,లైన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, లైన్ మెన్ రవి జాకీర్, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి,నాయకులు తొగరు భాస్కర్,బాణాల లక్ష్మణ్, కాటం కొమురయ్య కాటం యాదయ్య జెట్ట కృష్ణయ్య, మరాఠీ యాదయ్య,పుదుచ్చేరి ఆనంద్,శనిగరం ఉప్పలయ్య, దేవర వెంకన్న,విభూది సురేష్,కన్నం రమేష్, మరాఠీ బీరేష్, తుపాకుల మధు , గోనెల రవిశంకర్ సెల్వం జ్ఞానేశ్వర్, అద్దంకి ప్రసాద్ , విభూది శివ, రేగు రవీందర్ ఆరూరి నరేష్ మేకల అశోక్ పట్టి కూటి ఉమాదేవి, పగిళ్ల సీతారాములు, మాలిగ గౌరీ శంకర్,చల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో నవంబర్ 26 దేశవ్యాప్త ప్రదర్శనలు**

**అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజ్జుకృష్ణన్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి అని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజ్జుకృష్ణన్ అన్నారు.బుధవారం లాలా పురం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర



ప్రభుత్వ విధానాలు – వ్యవసాయ రంగంలో సంక్షోభం పై చింత నిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో విజ్జుకృష్ణన్ ప్రసంగించారు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవటం వల్ల సాగుకు రైతులు దూరం అవుతున్న పరిస్థితి నెలకొంది అని అన్నారు, పంట పండిస్తున్న రైతుకు కొన్ని సందర్భాల్లో కేజీ ఉల్లిపాయలు,టమాటాలు,ఎల్లిపాయులు కు ఒక రూపాయి ధర వస్తే వినియోగదారులకు కంపెనీలు కేజీ 100 రూపాయలు కి విక్రయం చేస్తు లాభాలు పొందుతున్నాయి అని అన్నారు, నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులతో లొంగి పత్తి దిగుమతి సుంకం లేకుండా దిగుమతి చేసుకుంటు మన దేశ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ 8110 కూడా పొందకూడ అన్యాయం చేస్తుంది అన్నారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26 దేశవ్యాప్త ప్రదర్శనలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎనిమిది రకాల పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి నేడు కేవలం సన్న ధాన్యం కు మాత్రమే బోనస్ ఇస్తుంది అని అది కూడా రబీ సీజన్లో వరి సన్న ధాన్యం బోనస్ రైతులకు జమ చేయలేదు అన్నారు.తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2025 విద్యుత్ సంస్కరణల బిల్లు విద్యుత్ సరఫరా వ్యవస్థ ను ప్రైవేటీకరణ వైపు అడుగులు వేసేందుకు సిద్ధమవుతుంది అని దీని ద్వారా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ద్వారా ఉచిత విద్యుత్ రద్దు అవుతుంది అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం రైతాంగం కు విద్యుత్ సంస్కరణల అత్యంత ప్రమాదకరం అని అన్నారు సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగా రెడ్డి, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, రాయల వెంకటేశ్వరరావు, చింతల చెర్వు కోటేశ్వరరావు,రైతు మహిళ కో కన్వీనర్ బొంతు సమత,గుడ్డూరి ఉమా, రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, మల్లెంపాటి రామారావు,కొప్పుల కృష్ణయ్య, మేడా శరబంధి,సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తం, సంక్రాంతి చంద్రశేఖర్,దొండ్డపాటి నాగేశ్వరరావు నల్లమోతు మోహన్ రావు, తుళ్లూరు రమేష్,ప్రతాపనేని వెంకటేశ్వరరావు తోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# రేగా కాంతారావు వేసిన కొత్తగూడెం మండల కమిటీ ప్రకటనను ఖండించిన

**బి ఆర్ ఎస్ _ ఎస్ సి సెల్ జిల్లా నాయకులు దాసరి నాగేశ్వరరావు**

**పార్టీ శ్రేయస్సుకు విరుద్ధంగా ఉన్న కమిటీ పై పార్టీ అధిష్టానం స్పష్టత ఇవ్వాలి**

**వనమాను సంప్రదించకుండా కమిటీ వేయడం ఎంతవరకు సమంజసం**

కొత్తగూడెం కలెక్టరేట్, నంబర్ 12, ప్రజా జ్యోతి
కొత్తగూడెం నియోజకవర్గంలో ఇటీవల జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పార్టీ మండల కమిటీలను ప్రకటించిన తీరు తీవ్రంగా ఖండిస్తున్నామని,
నియోజకవర్గ ఇంచార్జీగా ఉన్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావును సంప్రదించకుండా, సమాచారం ఇవ్వకుండా కమిటీలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని, పార్టీ ఆచార వ్యవహారాలకు, క్రమశిక్షణకు విరుద్ధంగా ఉందని కొత్తగూడెం బి ఆర్ ఎస్. ఎస్ సీ జిల్లా నాయకులు దాసరి నాగేశ్వర రావు అన్నారు, బుధవారం పాల్వంచలో జరిగిన సమావేశంలో దాసరి నాగేశ్వరావు మాట్లాడుతూ
వనమా వెంకటేశ్వరరావు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసి, నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన దురంధర నాయకుడని, కొత్తగూడెం నియోజకవర్గంలో ఉన్న ప్రతి శిలాఫలకం



ఆయన కృషిని గుర్తు చేస్తుందన్నారు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీనియర్ నాయకుడుగా ఉన్న వనమాను సంప్రదించకుండా రేగా కాంతారావు కమిటీలు ప్రకటించడం పార్టీ సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఉందన్నారు,
పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి వనమా నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.
"జిల్లా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయం పార్టీ శ్రేయస్సుకు విరుద్ధంగా ఉంటుంద నీ. పార్టీ అధిష్ఠానం ఈ విషయంపై వెంటనే చర్య తీసుకొని స్పష్టత ఇవ్వాలి," అని ఆయన స్పష్టం చేశారు.
"పార్టీ ఐక్యతను కాపాడటమే ప్రతి నాయకుడి బాధ్యతని, కొత్తగూడెం నియోజకవర్గ స్థాయిలో సమావేశం
ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించాల నీ, లేని పక్షంలో ఈ గందరగోళం రాబోయే స్థానిక ఎన్నికలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు, కావున ఇప్పటికైనా పార్టీ అధిష్టానం చొరవ తీసుకొని కమిటీలపై స్పష్టత ఇవ్వాలని నాగేశ్వరరావు కోరారు†

# పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి

ఇల్లందు, నవంబర్ 12, ప్రజాజ్యోతి:
బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని ఇల్లందు పట్టణ నూతన అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్ స్పష్టం చేశారు. బుధవారం కరెంట్ ఆఫీస్ వద్ద గల బాలాజీ ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఇల్లందు పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన మహమ్మద్ జబ్బర్ కు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, బిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు దిండిగల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యమ పోరాట స్పూర్తితో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త శ్రమించి పార్టీ పిలుపుమేరకు ప్రతి ఒక్క కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిన విషయాన్ని గడప గడపకు తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్య పరచాలని సూచించారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. రాష్ట్ర ప్రజలు సైతం కేసీఆర్ ను మరలా ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ రంగనాథ్, చీమల సత్యనారాయణ, దేరంగుల పోషం, భావు సింగ్ నాయక్, వసంతరావు, ఎర్రబెల్లి కృష్ణయ్య, కడకంచి వీరాస్వామి, రామ్ లాల్ పాసి, ఉపేందర్, రవి, ఇమ్రాన్, సునీల్, మునిగంటి శివ, గడ్డి శ్రీను, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పదోన్నతి పై బదిలీ అవుతున్న దేవదాసు కు ఘన సన్మానం

సత్తుపల్లి నవంబర్12(ప్రజా జ్యోతి )
పట్టణ పరిధిలోని జలగం వెంగళరావు సింగరేణి ఉపరితల గని కార్యాలయంలో సంక్షేమ (వెల్ఫేర్ ఆఫీసర్) అధికారిగా విధులు నిర్వర్తించి, కొత్తగూడెం సింగరేణి సూపర్ మార్కెట్ కు మేనేజర్ గా పదోన్నతిపై బుధవారం బదిలీ అవుతున్న దేవదాస్ ను సింగరేణి, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి జే.వి.ఆర్ ఓ.సి లో అన్ని విభాగాల ఉద్యోగస్తులను సంఘటితం చేసి సంక్షేమ అధికారిగా ప్రతి ఒక్కరి సమస్యపై స్పందించిన ఏకైక అధికారి దేవదాసు అన్నారు. ఆయన తోటి ఉద్యోగస్తులతో ప్రవర్తించిన తీరు, మంచితనమే దేవదాసు కు ఉన్నత అధికారాన్ని తెచ్చి పెట్టిందని కొనియాడారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు పొందాలని సెక్యూరిటీ సిబ్బంది ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ అండ్ పిసి జూనియర్ ఇన్స్పెక్టర్, జమేధర్ లు, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్లు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

# నూరేళ్ల ముగింపు వేడుకను ఉత్సాహంగా జరుపు కోవాలి

- ఖమ్మం కేంద్రంగా సిపిఐ శత వసంతాల భారీ బహిరంగ సభ
- 40 దేశాల నుండి తరలిరానున్న ప్రతినిధులు
- ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ
- విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 12, ప్రజా జ్యోతి
ఖమ్మం కేంద్రంగా డిసెంబర్ 26న జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభను ఘనంగా జరుపుకుందామని, ఇందుకోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణ పరిధిలోని విగలాంగుల కొలను లోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్లో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మి కుమారి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ, మండల, పట్టణల కార్యదర్శుల సమావేశం బుధవారం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భాగం హేమంతరావు మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రాని కంటే ముందే కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశ స్వతంత్ర సంగ్రామంలో తనదైన పాత్ర పోషించింద న్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఎందరో కమ్యూనిస్టు పార్టీ మహా నాయకులు






తన ప్రాణాలను పణంగా పెట్టారని , ఆనాటి నుండి నేటి వరకు పేదలు బడుగు బలహీన వర్గాలకు ఎర్రజెండా అండగా ఉందని. భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమే నని అన్నారు, ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసే పార్టీలను ఎన్నేళ్లవరకైనా ప్రజలు ఆదరిస్తారని, అందుకు సిపిఐ పార్టీ నిదర్శనం అన్నారు. ఖమ్మం కేంద్రంగా జరిగే శతవసంతాల ముగింపు సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలిరానున్నారని, కవులు మేధావులు, కళాకారులు ఈ వేడుకలో పాల్పంచుకుంటున్నారని , కొత్తగూడెం జిల్లా నుండి నుండి 3000 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లను కవాతు కోసం సిద్ధం చేస్తున్నామ నీ అందుకోసం జిల్లా వ్యాప్తంగా 10 కేంద్రాలలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తలిపారు. వేలాది మందితో నిర్వహించనున్న ఎర్ర కవాతుతో ఖమ్మం పట్టణం మరింత అరుణ వర్ణంగా మారనుందన్నారు.
అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి SK సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్ల ముగింపు సందర్భంగా సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగనుందని , కమ్యూనిస్టులకు కాలం చెల్లిందంటూ అవాకులు చెవాకులు పేలిన వారికి ఈ వేడుక చెంప పెట్టు కానుందాన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా జీపుజాతాలు ప్రారంభంకానున్నాయని, సిపిఐ చరిత్ర, పోరాటాలను ప్రతి ఒక్కరికి తెలిపే విధంగా ఇంటింటి ప్రచారం, నిధి సమీకరణ సాగుతుందని తెలిపారు. ఈ ముగింపు సభ దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా నిలిచే విధంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి లక్షలాదిగా ప్రజలను కదిలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె సారయ్య, సర్ రెడ్డి పుల్లారెడ్డి, రేసు ఎల్లయ్య ,చంద్రగిరి శ్రీనివాసరావు, సాలిగంటి శ్రీనివాస్, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, భూక్య దాసురు, కమటం వెంకటేశ్వర్లు, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, ముప్వ వెంకటేశ్వర్లు, తాతాజీ, మండల, పట్టణ కార్యదర్శులు ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీలకు వైద్య శిబిరం

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 12, ప్రజా జ్యోతి: గుంపెన పంచాయితీ పరిధిలోని జిహెచ్ కాలనీ శివారు ఇటుక బట్టీలో పనిచేసే చత్తీస్గడ్ వలస ఆదివాసీల కోసం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య బృందం బుధవారం వైద్య శిబిరం నిర్వహించింది. ఈ సందర్భంగా వలస కార్మికులలో చంటి బిడ్డ తల్లులు, చిన్నపిల్లలు, గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసర మైన మందులు పంపిణీ చేశారు.డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ మలేరియా,



డెంగ్యూ వంటి వ్యాధులు సోకకుండా దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా చంటి బిడ్డ తల్లులు తప్పనిసరిగా దోమతెరలు ఉపయోగించాలన్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ఎర్రగుంట ఆరోగ్య కేంద్రానికి వచ్చి తక్షణ వైద్య సేవలు పొందాలని ఆమె సూచించారు.
ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, హెల్త్ అసిస్టెంట్ రామదాసు, ఆరోగ్య కార్యకర్త రాణి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో పోలీసుల తనిఖీలు

### రద్దీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సోదాలు

హైదరాబాద్,నవంబర్12(ప్రజాజ్యోతి): దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు పేలుడు ఘటనతో దేశవ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. బుధవారం దేశంలోని ఐదు ప్రధాన నగరాల్లోని ఎయిర్ పోర్టులను పేల్చి వేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. ఆ జాబితాలో హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ సైతం ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. అందులో భాగంగా బస్ స్టాప్‌లు, దేవాలయాలు, షాపింగ్ మాల్స్‌లో తనిఖీలు చేపట్టారు. రద్దీ ప్రాంతాల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇక బాలా నగర్ పీఎస్ పరిధిలోని పలు షాపింగ్ మాల్స్, టెంపుల్స్, బస్ స్టాప్‌లలోనూ పోలీసులు తనిఖీలు చేపట్టారు.అలాగే పబ్లిక్ ప్లేసెస్ వద్ద బాంబ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీంతో రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రద్దీ వేళ.. ఈ సోదాల కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్‌లు పేల్చేస్తామంటూ ఇండిగో ఎయిర్ లైన్స్ కార్యాలయానికి ఈ మెయిల్ అందింది. ఈ ఎయిర్ లైన్స్ అధికారులు వెంటనే ఎయిర్ పోర్ట్ ఉన్నతాధికారులతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఐదు ఎయిర్‌పోర్ట్‌ల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టాయి. ఆ క్రమంలో ఆయా ఎయిర్ పోర్టుల్లోని ప్రయాణికులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. అయితే సోమవారం అంటే.. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద కారు బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 12 మంది మరణించారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. చాలా కాలం తర్వాత బాంబు పేలుడు సంభవించడం.. అదికూడా న్యూఢిల్లీలో కావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. ఈ బాంబు పేలుడు వెనుక ఎవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు జరుగుతుంది. అలాగే ఈ పేలుడు ఘటనలో అనుమానిత కారును ఫరీదాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఖండవాలి గ్రామం వద్ద పార్క్ చేసిన కారును గుర్తించారు. అనుమానిత కారు నెంబర్ ఆఐ 10 అఐ 0458గా గుర్తించారు. డాక్టర్ ఉమర్ పేరుపై ఈ ఎకో స్పోర్ట్స్ కారు రిజిస్టర్ అయినట్లు పోలీసులు కనుగొన్నారు. ఈ బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు.

## ఎగ్జిట్ పోల్ ఫలితాలతో బిజెపిలో హుషారు

**సంబరాలు చేసుకునేందుకు సిద్ధం అవుతున్న కాషాయపార్టీ 501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసినట్లు సమాచారం**

పాట్నా,నవంబర్12(ప్రజాజ్యోతి): హోరాహోరిగా సాగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఈ నెల 14న విడుదల కానున్నాయి. చాలావరకు ఎగ్జిట్స్ పోల్స్ ఎన్డీయే కూటమికే పట్టం కట్టాయి. దీంతో భాజపా శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఫలితాల రోజు భారీఎత్తున వేడుకలు చేసుకునేందుకుగానూ ఇప్పటినుంచే సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాషాయ పార్టీ రాష్ట్ర రాజధాని పట్నాలో 501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసినట్లు సమాచారం. ఫలితాల రోజు మేమంతా హోలీ, దసరా, దీపావళి, ఈద్ పండగలు చేసుకుంటాం. ఎందుకంటే.. ఓటర్లు ఎన్డీయే కూటమి అభివృద్ధికి జైకొట్టారని ఓ భాజపా నేత తెలిపారు.



గెలుపు సంబరాల్లో భాగంగా ప్రజలకు పంచేందుకుగానూ తమ పార్టీ ఇప్పటికే 501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసినట్లు వెల్లడించారు. పట్నాలోని ఓ లడ్డూ తయారీదారు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. నవంబర్ 14 ఉదయానికి డెలివరీ చేస్తామని చెప్పారు. బిహార్‌లో ఈ నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించారు. 1951 తర్వాత రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా దాదాపు 66.91 శాతం పోలింగ్ నమోదైంది. మంగళవారం పోలింగ్ ముగిసిన అనంతరం వివిధ సర్వే సంస్థల ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూడా మళ్లీ ఎన్డీయేనే అధికారాన్ని చేజిక్కించుకోబోతోందన్న అంచనాలను వెల్లడించాయి. అయితే, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ వీటిని తోసిపుచ్చారు. భాజపా అధిష్ఠానం ఆదేశాల మేరకు సర్వే సంస్థలు నడుచుకున్నాయని ఆరోపించారు. గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు.

## వరంగల్ నిజాం పాలనపై సమాచార శాఖ అధికారి బుక్

### కన్నెకంటి కాఫీ టేబుల్ ఆవిష్కరించిన సిఎస్

హైదరాబాద్,నవంబర్12(ప్రజాజ్యోతి): సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకట రమణ రచించిన కాఫీ టేబుల్ బుక్ ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు బుధవారం ఆవిష్కరించారు. డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయం లోని తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక కూడా హాజరయ్యారు. వరంగల్ నగరంలో అసఫ్‌జాహిల హయాంలో నిర్మితమైన అద్భుత కట్టడాలు, వరంగల్ కేంద్రం గా పాలనను చేసిన సుబేదారుల వివరాలు వారి చరిత్రతో కూడిన ఈ కాఫి టేబుల్ బుక్ చరిత్ర పరిశోధకులకు, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఉపయోగపడుతుందని సి.ఎస్ అన్నారు. పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వర్తిస్తూనే చారిత్రక అంశాలతో కూడిన ఈ కాఫీ టేబుల్ బుక్ ను వెలువరించడం అభినందనీయమని సి.ఎస్ ప్రశంసించారు. వరంగల్ అంటే... కాకతీయుల పాలన, వేయిస్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం వెంటనే మదికి వస్తాయి. అయితే, వరంగల్ నగరంలో అడుగు పెట్టగానే కాజిపేట నుండి మామునూర్ వరకు నిజాం నవాబులు నిర్మించిన అద్భుతమైన భవనాలు, కాజిపేట రైల్వే స్టేషన్, ప్రస్తుత మిషన్ భగీరథ పథకమైన ఇంటింటికి తాగునీరందించే ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్ ఎన్నో ఉన్నాయి. వీటితోపాటు వరంగల్ కేంద్రంగా వరంగల్ సుబాహ్ గా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలోని కొన్నిప్రాంతాలు ఉండేవి. ఈ వరంగల్ సుబేదారులుగా ఎవరెవరు ఉన్నారు. వారి ప్రత్యేకతలేమిటి, ఈ విషయమై కొన్ని అరుదైన, విశేషాలతోకూడిన సమాచారంతో పాటు నిజాం నిర్మిత హెరిటేజ్ కట్టడాల ఫోటోలతో కలిపి ఈ కాఫి టేబుల్ బుక్ ఉంటుంది. ఈ పుస్తకం చరిత్ర అధ్యయన వేత్తలు, విద్యార్థులు, చరిత్రపై ఆసక్తి ఉన్న వారికి ఉపయోగపడుతుంది.

# అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతా

**200 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం**

**42.63 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి**

**ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటమే ప్రభుత్వ లక్ష్యం**

**దేశంలోనే అత్యధికంగా 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు**

**జాబ్ మేళా ద్వారా 4,500 మందికి ఉద్యోగ అవకాశాలు**

**మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

గరిడేపల్లి,నవంబర్ 12,(ప్రజా జ్యోతి): హుజూర్నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.బుధవారం మంత్రి గరిడేపల్లి మండలంలోని 42 కోట్ల 63 లక్షల విలువ గల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయగా,పూర్తయిన పనులను ఆయన ప్రారంభించారు. మండలంలోని గడ్డిపల్లిలో 200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు గడ్డిపల్లి నుంచి పాఠశాల వరకు 8 కోట్ల 28 లక్షలతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.పొనుగోడు గ్రామంలో మూడు కోట్ల 15 లక్షలతో పొనుగోడు నుంచి అప్పన్నపేట వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులకు, మెయిన్ రోడ్డు నుంచి పాత బస్టాండ్ వరకు 50 లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులకు, మల్లయ్య గూడెం నుంచి పాత నేరేడుచర్ల వరకు 70 లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పొనుగోడు ఊర చెరువులో పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం అందించిన చేప పిల్లలను వదిలారు.మండల కేంద్రమైన



గరిడేపల్లి నుంచి అలింగాపురం వరకు 30 కోట్లతో నిర్మించిన డబుల్ రోడ్డు ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలనను అందిస్తున్నట్లు తెలిపారు. భగవంతుడి ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి రైతులకు వరి పంట కోసం సాగునీటిని ఎలాంటి అవాంతరాలు లేకుండా విడుదల చేసే అవకాశం కలిగిందన్నారు.నియోజకవర్గంలో ని ప్రతి ఎకరాకు నీరు అందించే అవకాశం కలగటం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా అత్యధిక వరి పంటను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రకెక్కిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 150 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి దేశంలో చరిత్ర సృష్టించింది అన్నారు.దీంతోపాటు దేశంలో మరెక్కడా లేని విధంగా 24 వేల కోట్లతో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదలకు సన్నబియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల లోపు వాడుకున్న కరెంటు వినియోగదారులకు ఉచితంగా అందించడం లాంటి మంచి పనులతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు.అన్ని రంగాల్లో ప్రజలకు మేలు చేసే విధంగా అద్భుతమైన పాలనను రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్నట్లు తెలిపారు.ప్రజలకు ప్రధానంగా విద్య,వైద్యం, సాగునీరు,తాగునీరు, రహదారులు,విద్యుత్ విషయాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి అవసరాలను గుర్తించి దానికి అనుగుణంగా పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

**కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి :**

గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ఉత్తమ్ మార్గ మధ్యలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలోని తేమశాతం పరిశీలన చేసే యంత్రాన్ని ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకొచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని ఆయన అధికారులు ఆదేశించారు.ఇటీవల వచ్చిన తుఫాన్ తో ఎంతోమంది రైతుల పండించిన ధాన్యం తడిసిపోయాయని,తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని ఆదేశించారు.రైతులకు దాన్యం అమ్మిన 48 గంటల్లో మద్దతు ధరతో పాటు



బోనస్ కూడా అందించే విధంగా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించేందుకు రైతుల కోసం 25 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సేకరించిన ధాన్యాన్ని ఎఫ్ సి ఐ నిబంధన మేరకు 17 శాతం కంటే తక్కువ తేమశాతం ఉండేవిధంగా అధికారులు ధాన్యాన్ని సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్,జిల్లా ఎస్పీ కే నరసింహ,ఆర్డీవో శ్రీనివాసులు,ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, పి.ఆర్ ఈ ఈ వెంకటయ్య,డిఈ రమేష్,మత్స్యశాఖ అధికారి నాగుల్ నాయక్,గరిడేపల్లి తహసిల్దార్ బండ కవిత, నియోజకవర్గ నాయకులు అరుణ్ కుమార్ దేశముఖ్,సాముల శివారెడ్డి,జల్ది రవికుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్,బచ్చలకూరి మట్టయ్య,నాయకులు మూలగుండ్ల సీతారాం రెడ్డి,కటకం రమేష్,గుండు రామాంజిగౌడ్,బాల్ దూరి సందీప్,పరమేష్, బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, రాయినిగూడెం,సర్వారం పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,పెండెం ముత్యాల గౌడ్,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శకుంతలా దేవి, విజయలక్ష్మి,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రజిత తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నివారిద్దాం

మొదటిపేజీ తరువాయి..

వాహనాలు సీజ్, పెనాల్టీతో పాటు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని వివరించారు. ప్రతి రోజు ఉ



దయం 6 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందుతుందని చెప్పారు. శాండ్, ÷÷-ల యాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ తరలించే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేపడతామన్నారు. అందుకోసం డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్ల వారిని వేధించ వద్దని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ఓవర్ స్పీడ్ వాహనాలతోపాటు సీసీ బస్సులు సీజ్ చేయాలని స్పష్టం చేశారు.
జేటీసీ, డీటీసీలు ప్రతి వారం రెండుసార్లు అంతర్రాష్ట్ర సీసీ బస్సులను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. టిప్పర్లు, ట్రాలీలు టార్పాలిన్‌తో కప్పకుండా వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం చేవెళ్ల ప్రమాదం తర్వాత 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో 352 లారీలు, 43 బస్సులు ఉన్నాయని వివరించారు.
ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు వేగవంతం చేయాలని.. సిబ్బందికి శిక్షణ బాట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి అవకాశాల కోసం మహిళా ఆటోలకు అనుమతులు మంజూరు చేయాలని మంత్రులను ఆదేశించారు. రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, చిల్డ్రన్ అవేర్‌నెస్ పార్క్‌ల వద్ద చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

## మళ్లీ వాయిదా ..

మొదటిపేజీ తరువాయి..

తీసుకోనున్నట్లు సమాచారం. ఈ మంత్రివర్గ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. వాస్తవానికి తెలంగాణ కేబినెట్ సమావేశం ఈ నెల 7వ తేదీన జరగాల్సి ఉ



ండే. కానీ సమావేశాన్ని 12వ తేదీకి వాయిదా వేశారు. మళ్లీ ఇవాళ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఫలితం తేలిన మరుసటి రోజున కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం.

## మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ చేసి ఎక్కువ సీట్లు గెలిచిందన్నారు. నిజామాబాద్‌లో ఓటు చోరీ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీలో ఆధారాలను ఫిరోజ్ ఖాన్ బయట పెట్టాడని, ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తుందనుకోవడం లేదని కూడా టీపీసీసీ చీఫ్ చెప్పారు. ఫిరాయింపుల వ్యవహారం స్పీకర్ పరిధిలో ఉంది. దానం నాగేందర్ మా పార్టీ విధానాలు నచ్చి మాతో ప్రయాణిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కెసిఆర్ ఎందుకు ప్రచారం చేయలేదో ఆ పార్టీ నేతలే చెప్పాలి.
ఇంపా÷-టర్గ÷ంట్ వ్యక్తులకు కెసిఆర్ ఫోన్ లు చేసినట్లు మాకు సమాచారం ఉంది. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరగడం దురదృష్టకరం. ఢిల్లీలో బాంబ్ బ్లాస్టింగ్, కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యమని ఆయన అన్నారు.

## డిజిపిపై అభ్యంతరకర వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ఐపిఎస్ అధికారుల సంఘం వార్నింగ్ ఇచ్చింది. ఆఉఖకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని హెచ్చరించింది. ఒక మీడియా ఛానల్ ఇంటర్వ్యూలో కేటీఆర్ చేసిన అవమానకర వ్యాఖ్యలను తెలంగాణ ఐపిఎస్ అధికారుల సంఘం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొంది. దీనికి సంబంధించి ఐపీఎస్ అధికారుల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. డిజిపి శివధర్ రెడ్డి ఇంకా, మొత్తం రాష్ట్ర పోలీసు వ్యవస్థను లక్ష్యంగా చేసుకొని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారని సంఘం ఆరోపించింది. పోలీస్ వ్యవస్థ పై నిజమైన అభ్యంతరాలు ఉంటే, వాటిని బహిరంగంగా దూషించడం కాకుండా చట్టబద్ధంగా లేవనెత్తాలని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలను తప్పుదారి పట్టించి, పోలీసుల నిష్పాక్షికత, వృత్తి గౌరవాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నాం.. అంటూ ప్రకటన విడుదల చేసింది. ఉఖ రాష్ట్ర పోలీసు వ్యవస్థకు అధిపతి అని, అలాంటి వ్యక్తిపై వ్యక్తిగత లేదా పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు సరైనవి కావని పోలీస్ అధికారుల సంఘం తెలిపింది. రాజకీయ ప్రయోజనాల కోసం సర్వీసులో ఉన్న అధికారులపై నిరాధార ఆరోపణలు చేయడం సరైంది కాదని, తెలంగాణ పోలీసులు ఎల్లప్పుడూ చట్టబద్ధంగా పనిచేస్తున్నారని సంఘం తన ప్రకటనలో వెల్లడించింది.

## మేడారంలో మంత్రుల పర్యటన

మొదటిపేజీ తరువాయి..

అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం,



బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమలు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారన్నారు. సమ్మక్క – సారలమ్మ ఆదివాసీల అస్థిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967